21CTR1:21CTR1.qxd 9/20/2026 10:47 PM Page 1



## గజవాహనంపై ఊరేగిన గజాననుడు



కాణిపాకంలో ఆదివారం రాత్రి గజవాహనంపై ఊరేగుతున్న గజాననుడు


# తిరుపతి - చిత్తూరు

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

30 ఏళ్ళ ప్రస్థానం వార్త 30 వార్షికోత్సవం 1996 - 2026


స్వర్ణకాంతుల్లో సప్తగిరీశుడు

# దివ్య విహారం

-గోవిందనామస్మరణతో మార్మోగిన మాడ వీధులు



తిరుమల, సెప్టెంబర్ 20ప్రభాతవార్తప్రతినిధి:

శ్రీదేవిభూదేవి సమేత మలయప్పస్వామిఆదివారం సాయంత్రం స్వర్ణరథంపై కటాక్షించారు. సాలకట్ల బ్రహ్మోత్సవాల్లో ఆదివారం సాయంత్రం స్వర్ణరథోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. మలయప్పస్వామి శ్రీదేవి భూదేవి సమేతంగా స్వర్ణరథంపై తిరుమాడ వీధుల్లో విహరిస్తూ భక్తులకు దివ్యదర్శనమిచ్చి అనుగ్రహించారు. స్వర్ణకాంతులతో మెరిసిన రథంపై శ్రీదేవి, భూదేవి సమేత మలయప్పస్వామి దివ్యమంగళ స్వరూపాన్ని దర్శించుకున్న భక్తులు పులకించిపోయారు. స్వర్ణరథోత్సవాన్ని భక్తిశ్రద్ధలతో దర్శించుకోవడం ద్వారా శ్రీదేవి, భూదేవి సమేత శ్రీవారి అనుగ్రహంతో సకల శుభాలు, సుఖసంతోషాలు, ఐశ్వర్యం, ధాన్యసమృద్ధి కలుగుతాయని భక్తుల విశ్వాసం. ఈ స్వర్ణరథోత్సవంలో టిటిడి ఈఓ ముద్దాడ రవిచంద్ర, అదనపు ఈఓ సిహెచ్. వెంకయ్య చౌదరి, బోర్డు సభ్యులు సుచిత్ర ఎల్లా, వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి, సినీనటుడు నందమూరి బాలకృష్ణ సతీమణి నందమూరి వసుంధర, ఎస్వీబిసి ఛైర్మన్ శ్రీధర్ వర్మ, ఆలయ పారుపత్తేదార్ హిమత్‌గిరి, అర్చకులు అధికారులు పాల్గొన్నారు.

# కుప్పానికి జలదాత.. అభివృద్ధి ప్రదాత సిఎం చంద్రన్న

- మళ్లీ కృష్ణమ్మ కుప్పంలో పరవళ్లు.. ఇండస్ట్రియల్ సెంటర్‌గా ఎదుగుతున్న పాగురుపల్లి !!
- రైతన్నలు.. మహిళలు.. యువతకు ఆర్థిక పురోభివృద్ధికి భరోసా !!
- స్వర్ణకుప్పం సాధనే లక్ష్యం.. కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు !! - కుప్పంలో ప్రగతి ఇక అన్‌స్టాపబుల్ !!






పాగురుపల్లిలో ప్రారంభమైన అబీస్ ప్రొటీన్స్ పరిశ్రమ, పాగురుపల్లిలోని పరిశ్రమలకు కేటాయించిన స్థలాలు, కుప్పానికి మళ్లీ చేరుతున్న కృష్ణాజలాలు

కుప్పం, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త

తన సొంత నియోజకవర్గం కుప్పం రూపురేఖలు, దశదిశలు మార్చేందుకు సిఎం చంద్రబాబునాయుడు అభివృద్ధి కంకణం కట్టుకున్నారు. కుప్పంలో అభివృద్ధి అంటే 2024కు ముందు ఆతర్వాత అనే రీతిలో ముందుకు దూసుకెళ్తున్నారు. కుప్పాన్ని సమగ్ర అభివృద్ధి చేసే దిశగా అందుకు తగిన ప్రణాళికలను రాజధాని అమరావతి నగరంకు మాస్టర్ ప్లాన్ రూపొందించిన సింగపూర్‌కు చెందిన సుర్బానా జురాంగ్ సంస్థతో మాస్టర్ ప్లాన్‌కు రూపకల్పన చేశారు. రెండున్నర ఏళ్ల కాలంలోనే కుప్పం నియోజకవర్గం అభివృద్ధి పథంలో దూకుడు పెంచింది. మరో పక్క కుప్పాన్ని ఇండస్ట్రియల్, మిల్క్, మీట్, హార్టీకల్చర్ హబ్‌గా మార్చేందుకు సిఎం చంద్రబాబు చర్యలు చేపట్టారు. కుప్పం పట్టణాన్ని ఓ మోడల్ టౌన్‌గా మలచేందుకు అన్ని రంగాలా కృషి చేస్తున్నారు. ప్రస్తుత కుప్పం పర్యటనలో 289.5కోట్ల విలువైన అభివృద్ధి పనులు ప్రారంభించడంతో పాటు 38.5కోట్ల విలువైన పనులకు సిఎం చంద్రబాబు శంకుస్థాపన చేయనున్నారు.

**ఇండస్ట్రియల్ సెంటర్‌గా పాగురుపల్లి :** గుడుపల్లె మండలం పొగురుపల్లి ప్రాంతం ఇండస్ట్రియల్ సెంటర్‌గా ఎదుగుతోంది. ఈ ప్రాంతంలోనే ప్రభుత్వం ఎంఎస్ఎంఇ పార్కును ఏర్పాటుచేయగా గత పర్యటనలోనే సిఎం చంద్రబాబు నాయుడు ప్రారంభించారు. తాజాగా అదే ప్రాంతంలో సుమారు 8.50ఎకరాల్లో ఇండస్ట్రియల్ పార్కును సైతం ఏర్పాటుచేస్తున్నారు. కుప్పానికి ఇప్పటికే దాదాపు 10వేల కోట్ల పెట్టుబడులు, 32 పరిశ్రమలు వచ్చేలా సిఎం చంద్రబాబు చొరవ చూపారు. పొగురుపల్లి ప్రాంతంలో ఇప్పటికే అబీస్ ప్రోటీన్ సంస్థ కార్యకలాపాలు ప్రారంభించగా మరిన్ని పరిశ్రమలు నిర్మాణ దశలో ఉన్నాయి. కుప్పం ప్రాంతంలో రోజుకు 10లక్షల లీటర్ల పాల ఉత్పత్తి లక్ష్యంగా సిఎం చంద్రబాబు నిర్దేశించిన నేపథ్యంలో కుప్పంలో పాలు ఆధారిత పరిశ్రమలు సైతం ఏర్పాటవుతున్నాయి. చికెన్ ప్రాసెసింగ్ పరిశ్రమలు సైతం ప్రారంభమయ్యాయి. దీనికితోడు అడిడాస్ షూ కంపెనీ, అత్త గ్రూప్, ఆదిత్యబిర్లా హిండాల్కో, ఇ- రాయిస్, ఏస్ ఇంటర్నేషనల్, షాలిమార్ గ్రూప్ తదితర కంపెనీలు పొగురుపల్లి ప్రాంతంలో ఏర్పాటుకానున్నాయి. పరిశ్రమలకు అవసరమైన అన్ని వసతులను సిఎం చంద్రబాబు ఆదేశాలతో ప్రభుత్వం కల్పిస్తోంది. ఈ పరిశ్రమలన్నీ ప్రారంభమైతే కుప్పంలో ప్రత్యక్షంగా, పరోక్షంగా 80వేలమందికి ఉపాధి లభిస్తుంది.

**కుప్పానికి మరలా కృష్ణాజలాలు :** సుమారు 750కి.మీ.ల దూరంలో ఉన్న శ్రీశైలం నుంచి సిఎం చంద్రబాబునాయుడు దాదాపు 3500కోట్ల వ్యయంతో కుప్పానికి హెచ్ఎన్ఎస్ఎస్ కాలువల ద్వారా కృష్ణాజలాలు తీసుకువచ్చారు. దీంతో కుప్పం ప్రాంత ప్రజల చిరకాల వాంఛ తీరింది. గతేడాది ఆగస్టులో కృష్ణమ్మకు కుప్పంలో సిఎం చంద్రబాబు జలహారతి పట్టారు. ఈ ఏడాది కాలంలో కుప్పం ప్రాంతంలో దాదాపు 115 చెరువులు కృష్ణాజలాలతో నిండాయి. అయితే ఈ ఏడాది ఎల్‌నినో ప్రభావం ఉండగా చెరువుల్లో పలుచోట్ల నీరు అడుగంటడంతో మరోమారు కుప్పానికి కృష్ణాజలాల తరలింపుకు సిఎం చంద్రబాబు ఆదేశించారు. ఈనెల 22న శాంతిపురం మండలం గుండిశెట్టిపల్లిలో కృష్ణమ్మకు జలహారతి కార్యక్రమాన్ని సిఎం చేపడతారు. కుప్పం ప్రాంతంలో ఉన్న దాదాపు 545 చిన్న, పెద్ద చెరువులన్ని ఒటినీ కృష్ణాజలాలతో నింపేందుకు అధికారులు రూపొందించిన సమగ్ర నివేదికకు ప్రభుత్వం ఆమోదించింది. చెరువుల అనుసంధానంకై సుమారు 400కోట్లను మంజూరు చేయనుంది.

**రైతులు..మహిళలు, యువత ఆర్థికాభివృద్ధికి భరోసా :** కుప్పం ప్రాంతంలో వ్యవసాయ, అనుబంధ రంగాలను మరింత అభివృద్ధి చేసే దిశగా సిఎం చంద్రబాబు చర్యలు చేపట్టారు. కుప్పంలో ప్రకృతి వ్యవసాయం, ఉద్యానవన, పట్టు శాఖలు, ఆధునాతన పర్యావరణ సహిత ఆధునాతన కోళ్ల పరిశ్రమల అభివృద్ధిని ప్రోత్సహిస్తున్నారు. మహిళలకు కుప్పం ఏరియా డెవలప్‌మెంట్ అథారిటీ (కడ), పలు సంస్థల ద్వారా ఆర్థికాభివృద్ధి చెంది స్వయం ఉపాధి పొందేలా చర్యలుచేపట్టారు. యువతకు ఉద్యోగావకాశాలకై నైపుణ్యాభివృద్ధిలో శిక్షణ కల్పిస్తూ తరచూ జాబ్‌మేళాలు నిర్వహించి ఉపాధి మార్గాలు లభించేలా చర్యలు చేపట్టారు. వ్యవసాయ పర ంగా కృష్ణాజలాలు రావడంతో కుప్పం ప్రాంతంలో పంటలసాగు విస్తీర్ణం సైతం పెరిగింది. ఏదిఏమైనా సిఎం చంద్రబాబు కుప్పంలో ఇక అభివృద్ధి అన్‌స్టాపబుల్ అంటూ ముందుకు

## గజవాహనంపై శ్రీనివాసప్రభువు



తిరుమల, సెప్టెంబర్ 20ప్రభాతవార్తప్రతినిధి:

సిరులతల్లి శ్రీమహాలక్ష్మిని వక్షస్థలంలో నిలుపుకున్న శ్రీనివాసుడు ఆదివారం రాత్రి గజవాహనాన్ని అధిరోహించి మాఢవీధుల్లో భక్తులకు దర్శనమిచ్చాడు. సాలకట్ల బ్రహ్మోత్సవాలలో ఆదివారం రాత్రి గజవాహనంపై ఏడుకొండలస్వామి కటాక్షించారు. రాజులకు విజయభిహ ్నంగా గజాలపై యుద్ధాలకు వెళతారు. అంతటి శక్తివంతమైన గజాన్ని దేవదేవుడు వాహనంగా చేసుకుని గజేంద్రమోక్షకుడు దర్శనమివ్వడం శుభకరం. రాత్రి 7గంట లకు అర్చకులు కర్పూరహారతులిచ్చి వాహనం బయలుదేరింది. వాహనసేవలో పెద్దజీయర్, చిన్నజీయర్ స్వామి, టిటిడి ఛైర్మన్ బి.ఆర్. నాయుడు, ఈఓ ముద్దాడ రవిచంద్ర, బోర్డు సభ్యులు, టిటిడి అదనపు ఈఓ వెంకయ్య చౌదరి, సివిఎస్ఓ మురళీకృష్ణ, జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు తదితరులు పాల్గొన్నారు.

## నేడు సిఎం చంద్రబాబు కుప్పం పర్యటన

**- పర్యటనలో స్వల్పమార్పు.. రేపు కృష్ణమ్మకు జలహారతి**



కుప్పం, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త

సిఎం చంద్రబాబునాయుడు రెండు రోజుల కుప్పం పర్యటనలో భాగంగా సోమ, మంగళవారాల్లో పర్యటించనున్నారు. ముందుగా అనుకున్న పర్యటనలో స్వల్పమార్పు చోటుచేసుకుంది. సోమవారం శాంతిపురం మండలం గుండిశెట్టిపల్లిలో నిర్వహించాల్సిన కృష్ణమ్మకు జలహారతి కార్యక్రమంను సిఎం చంద్రబాబునాయుడు మంగళవారాల్లో చేపడతారు. ఇక సోమవారం కుప్పంలో సిఎం పర్యటన వివరాలిలా .. సోమవారం బెంగళూరునుంచి బయలుదేరి ఉదయం 10.30గంటలకు శాంతిపురం మండలం తుమ్మిశి హెలికాప్టర్‌కు చేరుకుంటారు. అక్కడ నుంచి 11గంటలకు కుప్పం పట్టణంలోని కొత్తపేట ప్రాంతంకు చేరుకుంటారు. 11గంటలనుంచి ప్రభుత్వంనుంచి లబ్ధిపొందిన లబ్ధిదారుల వీడియోలను వీక్షిస్తారు. 11.20నుంచి మధ్యాహ్నం 1గంట వరకు బహిరంగసభలో సిఎం ప్రసంగిస్తారు. మధ్యాహ్నం 2గంటలకు అభివృద్ధి కార్యక్రమాల గేలరీ పరిశీలన, అభివృద్ధి పనుల ప్రారంభం, శ oకుస్థాపనలు చేపడతారు. 4.05గంటలకు తంబిగానిపల్లి క్రాస్ వద్ద రైతు బజార్ నిర్మాణంకు శంకుస్థాపన చేస్తారు. అనంతరం 4.30గంటలకు కడపల్లిలోని తమ స్వగృహం చేరుకుంటారు. అక్కడ ఆదిత్యబిర్లా గ్రూప్ ప్రతినిధులు, నేషనల్ హైవేస్ అథారిటీ అధికారులు, జిల్లా అటవీ అధికారితో సమావేశమవుతారు. రాత్రి 9.30గంటలకు స్వగృహం నుంచి బయలుదేరి కుప ్ం రైల్వేస్టేషన్ చేరుకుంటారు. అక్కడ దక్షిణ పశ్చిమ రైల్వే జిఎంతో ప్రతిపాదిత రైల్వే ప్రాజెక్టులపై చర్చిస్తారు. అనంతరం రైల్వేస్టేషన్‌ను పరిశీలిస్తారు. రాత్రి 10.30గంటలకు దాదర్ - పుదుచ్చేరి మధ్య తిరిగే రైలును జెండా ఊపి ప్రారంభిస్తారు. అనంతరం 11గంటలకు కడపల్లిలోని తమ స్వగృహంకు చేరుకుంటారు.

# బై బై గణేషా..

**చంటి పిల్లలను తల్లిదండ్రుల సమక్షంలోనే అనుమతి**

**- వినాయక సాగర్‌కు పటిష్ట బందోబస్తు**





తిరుపతి క్రైమ్, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త:

తిరుపతి నగర ప్రజలు భక్తిశ్రద్ధలతో నిర్వహించిన వినాయక చవితి పండుగ తుది దశక దస అయిన 7వ రోజు రావడంతో బై బై గణేష అంటూ భారీ విగ్రహాలు వాహనాలపై కొలువుదీర్చి ఊరేగింపుగా తీసుకువచ్చి వినాయక సాగర్‌లో నిమజ్జనం చేశారు. నగరంలో మొత్తం దాదాపు 700 విగ్రహాలు ఏర్పాటు చేసినట్లు నమోదు కాగా మూడవరోజు, ఐదవ రోజు సుమారు 400 వాహనాలు నిమజ్జనం కార్యక్రమాన్ని పూర్తి చేశారు. మిగిలిన 300 విగ్రహాలను ఏడవ రోజైనా ఆదివారం వినాయకసాగర్‌కు ఊరేగింపుగా తీసుకొచ్చి కమిటీ నిర్వాహకుల ఆధ్వర్యంలో నిమజ్జనం చేశారు. తిరుపతి ఎస్పీ సుబ్బారాయుడు ఆదేశాల మేరకు పోలీసులు పూర్తి స్థాయి ఏర్పాట్లు చేశారు. భారీ విగ్రహాలను సాయంత్రం నాలుగు గంటల నుంచి వినాయక సాగర్‌కు తరలించడానికి వినాయక సాగర్ వద్ద అన్ని ప్రభుత్వ శాఖల సమన్వయంతో పటిష్టమైనటువంటి భద్రతా చర్యలు తీసుకున్నారు. ఈ సందర్భంగా పోలీసులు చంటి పిల్లలను తల్లిదండ్రుల సమక్షంలో మాత్రమే వినాయక సాగర్‌కు తీసుకురావాలని, భారీ విగ్రహాలను తరలించే సమయంలో ట్రాక్టర్లపై చిన్నపిల్లలు పెద్దలు ప్రమాదాలు జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఏఎస్పి రవి మనోహర్ ఆచారి, డిఎస్పి భక్తవత్సలం, సిఐ రామ్ కిషోర్ సూచించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఆఫీసర్ యువ అన్వేష్, కమిటీ కన్వీనర్ సామంచి శ్రీనివాస్ గుండాల గోపీనాథ్ రెడ్డి, ఆర్సీ మునికృష్ణ, వేణుగోపాల్ నాయుడు, కొండే చెంగారెడ్డి, ఇతర కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# పాత్ర ధారులు సరే . . . సూత్రధారులెవరు?!!

**విచారణ కమిటిలో అయినా వెల్లడి కాగలదా?**

శ్రీకాళహస్తి, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త

శ్రీకాళహస్తి ఏరియా ఆసుపత్రిలో చోటు చేసుకున్న ఎన్‌టిఆర్ ఆరోగ్యశ్రీ నిధుల దుర్వినియోగం గోల్‌మాల్‌పై అలాగే ఆసుపత్రిలో చోటు చేసుకున్న పలు అవకతవలపై సోమవారం విచారణకు ఉన్నత స్థాయి అధికారులు కమిటిని నియమించినట్లు సమాచారం. ఈ కమిటి విచారణలో అయినా వాస్తవాలు వెల్లడి కాగలవా? లేక కమిటి విచారణ కూడా తూ తూ మంత్రంగా సాగుతుందా? అనేది పరిశీలకుల్లో చర్చనీయాంశంగా మారింది. ఇక్కడ జరిగిన అవినీతిలో ఓ ఉద్యోగిని సస్పెండ్ చేసారు. మరో నిందితుని గుర్తించి పోలీసు కేసు నమోదుతో సరిపెడతారా? అనేది హాట్‌టాపిక్‌గా మారింది.

**పాత్రధారులు సరే . . . సూత్రధారులెవరు?**

శ్రీకాళహస్తి ఏరియా ఆసుపత్రిలో ఎన్‌టిఆర్ ఆరోగ్యశ్రీ పథకం నిధులు అధికారులు చూపిన లెక్కల ప్రకారం రూ.48లక్షలు స్వాహా చేసినట్లు పోలీసులకు ఇచ్చిన నివేదికలు పొర్కొన్నారు. ఈ మేరకు టూటౌన్ పోలీసులు కేసు నమోదు చేసారు. కంప్యూటర్ సమాచారం అంతా ఆసుపత్రి సూపరింటెండెంట్ పోలీసులకు అందించారు. ఈ అవకతవకలు స్వాహాయాణంపై పంచాయతీలు జరిగాయి. నిందితులుగా చెప్పబడుతున్న ఇద్దరు చిరుద్యోగులు 'తాము స్వాహా చేసిన' రూ.22లక్షలు తిరిగి చెల్లించారు. అయితే మిగిలిన సొమ్ములు తమకు సంబంధం లేదంటూ తాము పోలీసు స్టేషన్‌కు అయితే వెళతాము అంటూ పంచాయతీలో చెప్పినట్లు ప్రచారం జరుగుతుంది. అవకతకల రూపంలో అవినీతి జరిగింది రూ.48లక్షలు, తాము వాడుకున్నట్లు చెప్పబడుతున్నది రూ.22లక్షలు. మరి మిగిలిన రూ.26లక్షలు ఏమైనట్లు అని చర్చించుకుంటున్నారు. పాత్రధారులును అదుపులో తీసుకున్నారు. వారి నుంచి రికవరి మిగిలిన సొమ్ములు నిందితులు ఎవరికి ఇచ్చారు? పోలీసుల విచారణలో తేలాలి!కానీ విచారణ ఎంత వరకు వచ్చిందో ఎవ్వరికి తెలియదు. ఇక నిందితులను అరెస్టు చేసినట్లు కూడా లేదు. మిగిలిన సొమ్ములు నిందితులు ఎవ్వరికి అ ఒదించారో తేలాల్సి ఉ ంది. అంతేకాక ఇంత జరుగుతున్నా ఆసుపత్రి సూపరింటెండెంట్‌కు తెలియదనటం నమ్మదగిన విషయమా? అంటే ఆసుపత్రి పాలన ఎంత దయనీయంగా ఉందో అర్థమౌతుంది. ప్రభుత్వం నిరుపేదల వైద్యానికి ప్రభుత్వ ఆసుపత్రులను కార్పొరేట్ స్థాయిలో తీర్చి దిద్దాలన్న లక్ష్యం ఇలా అయితేఎలా సాధ్యం? సోమవారం కమిటి విచారణ ఏం చేస్తుందన్నది ఆస్తికరంగా మారింది. ఇక్కడ పరిపాలనలో పారదర్శకత ఎంత ఉందనేది డ్యూటీల నిర్వహణ పరిశీలిస్తే అర్థమౌతుంది. అంతేకాక గత మూడు సంవత్సరాలుగా అత్యవసర సీజర్‌లు ఎన్ని జరిగాయనేది మరో అంశం. ఇక రాత్రి డ్యూటీలు ఎలా జరుగుతున్నాయన్నది మరో అంశం. ఇక్కడ ఇష్టారాజ్యంగా ఎవరికి వారు అన్నట్లు పరిపాలన మారింది. సర్టిఫికేట్లకు కూడా రేట్లు ఖరారు చేసి వసూలు చేసుకున్నారంటే పరిస్థితి అర్థమౌతుంది. విచారణ కమిటి తమ విచారణలో కీలక అంశాలను పరిగణలోకి తీసుకొని ప్రక్షాళణ చేస్తారా? లేక తూ తూ మంత్రంగా ముగిస్తారా? అని వేచి చూడాలి!

# సత్యవేడు టీడీపీలో సమన్వయంపై అధిష్ఠానం దృష్టి...?

**ఒకే రోజు శంకర్‌రెడ్డి, గంగాప్రసాద్‌లతో వెర్వేరు భేటిలు...**




తిరుపతి లీగల్, సెప్టెంబరు 20 ప్రభాతవార్త:

తిరుపతి జిల్లాలోని సత్యవేడు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీలో సమన్వయ అంశం మరోసారిచర్చనీయాంశంగా మారింది. ఆదివారం ఒకే రోజు నియోజకవర్గ సమన్వయ బాధ్యతలు నిర్వహిస్తున్న కూరపాటి శంకర్‌రెడ్డి ఒక వర్గం నాయకులు సమావేశం కాగా, మరోవైపు సీనియర్‌నాయకుడు కొండేపాటి గంగా ప్రసాద్‌ను మరో వర్గం నాయకులు కలవడం రాజకీయ ప్రాధాన్యత సంతరించుకుంది. తిరుపతి కేఎస్ఆర్ మహల్‌లో జరిగిన సమావేశంలో శంకర్‌రెడ్డి స్థానిక సంస్థల ఎన్నికలకు పార్టీ శ్రేణులు సిద్ధం కావాలని, గ్రామ స్థాయి నుంచి బూత్ స్థాయి వరకు సమన్వయంతో పని చేయాలని సూచించారు. పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని నాయకులకు పిలుపునిచ్చారు. మరోవైపు చెన్నైలో గంగా ప్రసాద్‌ను కలిసిన నాయకులు నియోజకవర్గ రాజకీయ పరిస్థితులు, పార్టీ బలోపేతం, భవిష్యత్ కార్యక్రమాలపై చర్చించినట్లు తెలిపారు. పార్టీ అధిష్టానం మార్గదర్శకత్వంలో సమన్వయంతో ముందుకు సాగాల్సిన అవసరాన్ని గంగా ప్రసాద్ సూచించినట్లువెల్లడించారు.

**రాజకీయ విశ్లేషణ**

ఒకే రోజు జరిగిన ఈ రెండు బేటిలు సత్యవేడు టీడీపీలో నాయకత్వ సమన్వయంపై కొనసాగుతున్న చర్చకు అద్ధం పడుతున్నాయి. ఒకవైపు శంకర్‌రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ కార్యక్రమాలు, మరోవైపు సీనియర్ నాయకులతో కొనసాగుతున్న రాజకీయ సంప్రదింపులు కనిపిస్తున్నాయి. అయితే ఈ సమావేశాలను ఆధారంగా చేసుకుని పార్టీ అంతర్గత పరిస్థితిపై తుది నిర్ణయానికి రావడం కంటే, రాబోయే రోజుల్లో అధిష్టానం తీసుకునే నిర్ణయాలు, నాయకుల మధ్య సమన్వయం ఎలా కొనసాగుతుందన్నదే కీలకంగా మారనుంది. స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో సత్యవేడు నియోజకవర్గంలోపార్టీనాయకులు, కార్యకర్తలను సమన్వయం చేయడం ప్రాధాన్యత సంతరించుకుంది. నియోజకవర్గంలో ఏర్పడినసమన్వయ లోపాలను అధిష్టానం ఏ రీతిలో సరిదిద్దుతుంది...? అందరినీ ఒకే వేదికపైకి తీసుకురావడానికి ఎలాంటి చర్యలు చేపడుతుంది.... అన్నది రాజకీయ వర్గాల్లో ఆసక్తిని రేకెత్తిస్తోంది.

21 CTR 3:21 CTR 3.qxd 9/20/2026 10:27 PM Page 1



## ఓబులవారిపల్లిలో ఘనంగా గణనాధుల నిమజ్జనం

### కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేపట్టిన రూరల్ సీఐ...



ఓబులవారిపల్లి, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త

రైల్వే కోడూరు నియోజకవర్గంలోని ఓబులవారిపల్లి మండలంలో వినాయక చవితి పండుగను పురస్కరించుకొని ఏడవ రోజు దాదాపు 70 శాతం వినాయక బొమ్మలను ఆయా గ్రామాలలో రథయాత్ర చేపట్టి ఆ తరువాత భక్తిశ్రద్ధలతో. మేళతాళాలు మధ్య బాణాసంచా పేలుస్తూ.. పురవీధులలో ఊరేగిస్తూ మంగంపేట గోవిందమ్మ కుంట వద్దకు నిమజ్జనానికి తరలించారు. పుట్టుక వారి పల్లి. ఓబులవారిపల్లి. కటికం వారి పల్లి, రైల్వే కోడూరు రూరల్ ప్రాంతాల నుంచి నిమజ్జనానికి సాయంత్రానికి 7 గంట అలా సమయంలో నిమజ్జనం ఏర్పాట్లు పోలీసులు దగ్గరుండి రైల్వే కోడూరు సిఐ శ్రీనివాసులు ఆధ్వర్యంలో గణనాధుల నిమజ్జనం ఏర్పాట్లు పూర్తి చేశారు. ఈ కార్యక్రమంలో పోలీసులు, రెవెన్యూ అధికారులు, ఏపీఎండిసి అధికారులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాద వేళ.. మెకానిక్‌లకు వైద్య అండ

### 10 నుంచి 20 శాతం రాయితీ.. ఉచిత అంబులెన్స్, ప్రథమ చికిత్స

తిరుపతి విద్య, సెప్టెంబర్ 20 ప్రభాత వార్త




ద్విచక్ర వాహనాల మరమ్మతులతో నిత్యం రద్దీగా ఉండే ప్రాంతాల్లో పనిచేసే మెకానిక్‌లకు అత్యవసర వైద్య సేవలు అందించేందుకు అమరా హాస్పిటల్స్ ముందుకొచ్చింది. తిరుపతి మోటార్‌సైకిల్ మెకానిక్ అసోసియేషన్ సభ్యులకు వైద్య సేవలపై 10 నుంచి 20 శాతం ప్రత్యేక రాయితీతోపాటు రోడ్డు ప్రమాదాలు, అత్యవసర పరిస్థితుల్లో ఉచిత అంబులెన్స్, ప్రథమ చికిత్స అందించనున్నట్లు అమరా హాస్పిటల్ చీఫ్ బిజినెస్ ఆఫీసర్ డి. వేణుగోపాల్ తెలిపారు. ఆదివారం గాంధీ భవన్‌లో అసోసియేషన్ అధ్యక్షుడు ఆవుల మునిరెడ్డి ఆధ్వర్యంలో జరిగిన నెలవారీ సమావేశంలో ఈ ప్రకటన చేశారు.సమావేశంలో అమరా హాస్పిటల్స్ గుండె వైద్య నిపుణులు డాక్టర్ కె. వెంకటశివ కృష్ణ గుండె వ్యాధులపై అవగాహన కల్పించారు. గుండె సంబంధిత సమస్యలను ముందుగానే గుర్తించడం, తీసుకోవాల్సిన జాగ్రత్తలతోపాటు హఠాత్తుగా అనారోగ్యానికి గురైనప్పుడు అందించాల్సిన ప్రథమ చికిత్స గురించి వివరించారు. గుండె వ్యాధులపై ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు.అనంతరం ఎస్‌ఎం ఎంటర్‌ప్రైజెస్ ప్రొప్రైటర్ వై. చంద్రశేఖర్, ఏఎస్‌ఎం వి. ప్రసాద్ ఆయిల్ ఉత్పత్తుల నాణ్యత, వినియోగంపై అవగాహన కల్పించారు. దీపావళి, ఆయుధ పూజ సందర్భంగా సభ్యులకు అందించాల్సిన కానుకలపై కార్యవర్గం చర్చించింది. కార్యక్రమంలో అసోసియేషన్ కార్యదర్శి గురునాథ ఆచారి, గౌరవ అధ్యక్షుడు జలంధర్, ఉపాధ్యక్షుడు ప్రభు, జాయింట్ సెక్రటరీ తేజారెడ్డి, ట్రెజరర్ గౌస్ బాషా, రాష్ట్ర ఆర్గనైజర్ మణికంఠ, కమిటీ ఇన్‌చార్జి కేశవ ఆచారి తదితరులు పాల్గొన్నారు.

## పిల్లల ప్రతిభకు.. బాలోత్సవం వేదిక



తిరుపతి విద్య, సెప్టెంబర్ 20 ప్రభాత వార్త

పిల్లల్లో దాగి ఉన్న సృజనాత్మకత, కళా నైపుణ్యం, ఆలోచనా శక్తిని వెలికితీసేందుకు తిరుపతి బాలోత్సవం-5వ పిల్లల పండుగ వేదిక కానుందని జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్ తెలిపారు. అక్టోబర్ 24, 25 తేదీల్లో శ్రీ గోవిందరాజస్వామి ఆర్ట్స్ కళాశాల ప్రాంగణంలో నిర్వహించనున్న ఈ వేడుకలను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా బాలోత్సవం పోస్టర్‌ను కలెక్టర్ ఆవిష్కరించారు.గత నాలుగేళ్లుగా బాలోత్సవం ద్వారా విద్యార్థుల్లోని ప్రతిభను ప్రోత్సహించడం అభినందనీయమన్నారు. చదువుతో పాటు కళలు, సృజనాత్మకత, జ్ఞానం, ఆత్మవిశ్వాసం పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఉపయోగపడతాయని పేర్కొన్నారు. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించాలని సూచించారు.ఈసారి సాంస్కృతిక, విద్యా విభాగాల్లో 35 అంశాలకు సంబంధించి 77 విభాగాల్లో పోటీలు నిర్వహించనున్నారు. జిల్లాలోని విద్యార్థులకు తమలోని ప్రతిభను ప్రదర్శించేందుకు ఇది మంచి అవకాశమని నిర్వాహకులు తెలిపారు. పిల్లల ప్రతిభను వెలికితీసే కార్యక్రమాలకు విద్యావేత్తలు, వివిధ సంస్థలు మరింత సహకరించాల్సిన అవసరం ఉందని కలెక్టర్ పేర్కొన్నారు.కార్యక్రమంలో బాలోత్సవం వ్యవస్థాపకులు మల్లారపు నాగార్జున, గౌరవాధ్యక్షులు టెంకాయల దామోదరం, అధ్యక్షులు నడ్డి నారాయణ, కార్యదర్శి పి. గురునాథం, కోశాధికారి పంచ ముఖేశ్వరరావు, బాలాజీ చౌదరి, మణికంఠ, మునిరాజు, డా. రవీంద్ర కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కంపు కొడుతున్న కనకంపాళెం బలిజ ఇండ్లు

పుత్తూరురూరల్, సెప్టెంబరు 20 ప్రభాతవార్త:

పుత్తూరు మండల పరిధిలోని కనకంపాళెం బలిజ ఇండ్లు డ్రైనేజీ కాలువలు ఏర్పాటు చేయకపోవడంతో



మురుగునీరు రోడ్డుపై ప్రవహిస్తోంది. ఈ గ్రామంలో సుమారు 15 కుటుంబాలు జీవనం సాగిస్తున్నారు. డ్రైనేజీ కాలువ ఏర్పాటు చేయకపోవడంతో ఈ పరిస్థితి ఏర్పడిందని గ్రామస్తులు వాపోతున్నారు. పక్కనే పాఠశాల ఉండడంతో విద్యార్థులకు ఇబ్బందులు తప్పడం లేదని, విద్యార్థులు తల్లిదండ్రులు వాపోతున్నారు. అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోవడం లేదన్నారు. పంచాయతీ అధికారులు చూసిచూడనట్లుగా వ్యవహరిస్తున్నారని, అనేక సార్లు పంచాయతీ అధికారులకు చెప్పినా కూడా పట్టించుకోవడంలేదని తెలిపారు. ఇప్పటికైనాసంబంధిత అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ను సద్వినియోగం చేసుకోండి

### కమిషనర్ జయకృష్ణ



తిరుపతి కార్పొరేషన్, సెప్టెంబరు 20 ప్రభాతవార్త:

నేడు నగరపాలక సంస్థ కార్యాలయంలో నిర్వహించే డయల్ యువర్ కమిషనర్, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని నగరపాలక సంస్థ కమిషనర్ జయకృష్ణ, ఐఏఎస్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో సెప్టెంబర్ 21 వ తేది సోమవారం ఉదయం 10 గంటల నుండి 2 గంటల వరకు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం, 10.30 నుండి 11.30 గంటల వరకు డయల్ యువర్ కమిషనర్ కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. ఫోన్ ద్వారా పిర్యాదులు చేసేవారు 08772227208 కి కాల్ చేసి మాట్లాడవచ్చని తెలియజేశారు. అర్జీదారులు వినతిపత్రంతో పాటు ఆధార్ కార్డు జతపరిచి, పనిచేయు ఫోన్ నంబర్లను పొందుపరచాలని కమిషనర్ తెలిపారు.

## ఘనంగా అనిల్ కుమార్ జన్మదిన వేడుకలు



పులిచెర్ల,సెప్టెంబరు 20 ప్రభాతవార్త:

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ (వైఎస్సార్‌సీపీ) రాష్ట్ర కార్యదర్శి వల్లివేడు రాజారెడ్డి (పృధ్వీరెడ్డి) ముఖ్య అనుచరుడు, వైఎస్సార్‌సీపీ యువ నాయకుడు అనిల్ కుమార్ జన్మదిన వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. వల్లివేడు రాజారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకల్లో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని అనిల్ కుమార్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఇంద్రసేనారెడ్డి, అమను, గోవర్ధన్, మునిరాజు, సుబ్రమణ్యం, రుకేష్ తదితరులు పాల్గొన్నారు

## ఉద్యోగానికి అవసరమైన నైపుణ్యాలపై ఐఈఏఐ దృష్టి



తిరుపతి విద్య, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త

చదువు పూర్తిచేసిన యువతలో ఉద్యోగానికి అవసరమైన నైపుణ్యాలను పెంపొందించి, పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా వారిని తీర్చిదిద్దడమే లక్ష్యంగా ఇన్‌స్టిట్యూషనల్ ఎంప్లాయబిలిటీ అడ్వాన్స్‌మెంట్ ఇనిషియేటివ్ (ఐఈఏఐ)ను ప్రారంభించినట్లు డేటాకోట్స్ ఎడ్యుటెక్ ప్రైవేట్ లిమిటెడ్ వ్యవస్థాపకుడు, సీఈఓ హర్షద్ బాషా బీ తెలిపారు. తిరుపతిలోని ఓ ప్రైవేట్ హోటల్‌లో శనివారం నిర్వహించిన ఐఈఏఐ-2026 సమ్మిట్‌లో కార్యక్రమాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా హర్షద్ బాషా బీ మాట్లాడుతూ విద్యార్థుల్లోని నైపుణ్య లోపాలను గుర్తించి కమ్యూనికేషన్ స్కిల్స్, ఇంటర్వ్యూ సన్నద్ధత, ప్లేస్‌మెంట్ అవకాశాలపై శిక్షణ అందిస్తామని తెలిపారు. విద్యార్థుల సామర్థ్యాలను అంచనా వేసి పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా తీర్చిదిద్దుతామన్నారు. పరిశ్రమలకు, విద్యార్థులకు మధ్య ఐఈఏఐ అనుసంధాన వేదికగా పనిచేస్తుందని చెప్పారు.యువతను ఉద్యోగాలకు చేరువ చేసేలా ఐఈఏఐను ఏర్పాటు చేయడం అభినందనీయమని ఎస్వీ వెటర్నరీ విశ్వవిద్యాలయం మాజీ వీసీ డాక్టర్ మొహ్మద్ హఫీజ్ అన్నారు. ఇంటర్వ్యూలకు సన్నద్ధత, ఉద్యోగావకాశాలపై అవగాహన కల్పించడంలో ఈ కార్యక్రమం ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొన్నారు. డి. నితిన్, వర్ష వి. కస్తూరి మాట్లాడుతూ యువతకు అవసరమైన నైపుణ్యాలు, ప్లేస్‌మెంట్ సమాచారాన్ని అందించడంలో ఐఈఏఐ కీలకంగా నిలుస్తుందని తెలిపారు.కార్యక్రమంలో డేటాకోట్స్ మానవ వనరుల విభాగాధిపతి వజీదా మెహర్, మార్కెటింగ్ విభాగాధిపతి తౌఫిక్ అహ్మద్‌తోపాటు పలు ఇంజనీరింగ్ కళాశాలల ప్రిన్సిపాళ్లు, విభాగాధిపతులు, ప్లేస్‌మెంట్ అధికారులు, వివిధ సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

## 46 ఏళ్ల తర్వాత మళ్లీ ఒక్కచోట..

### వ్యవసాయ కళాశాల మిత్రుల సందడి

తిరుపతి విద్య, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త



నాలుగున్నర దశాబ్దాలకుపైగా సాగిన ప్రయాణం.. వేర్వేరు ప్రాంతాలు.. విభిన్న రంగాల్లో ఉద్యోగ బాధ్యతలు.. అయినా కళాశాల రోజుల జ్ఞాపకాలు మాత్రం చెదరలేదు. తిరుపతిలోని ఎస్వీ వ్యవసాయ కళాశాలలో 1976లో చేరిన పాత విద్యార్థులు 46 ఏళ్ల తర్వాత మరోసారి ఒక్కచోట చేరి పాత జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. ఈ నెల 18, 19, 20 తేదీల్లో కళాశాల ప్రాంగణంలోని స్వాగత్ భవన్‌లో స్వర్ణోత్సవ పునఃకలయిక వేడుకలను నిర్వహించారు.1976 బ్యాచ్‌కు చెందిన 45 మంది పాత విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. 1980లో పట్టభద్రులైన వీరంతా అనంతరం దేశ, విదేశాల్లోని బ్యాంకులు, వ్యవసాయ విశ్వవిద్యాలయాలు, వ్యవసాయ శాఖల్లో వివిధ హోదాల్లో సేవలందించి పదవీ విరమణ చేశారు. ఉద్యోగ జీవితంలో ఎదురైన అనుభవాలను ఒకరితో ఒకరు పంచుకుంటూ, కళాశాలలో కలిసి గడిపిన రోజుల్ని గుర్తుచేసుకున్నారు. నాటి స్నేహాలు, విద్యార్థి జీవితంలోని మధుర జ్ఞాపకాలను నెమరువేసుకుంటూ స్వర్ణోత్సవ వేడుకలను ఉత్సాహంగా జరుపుకున్నారు.

## అప్పుల ఊబిలో పడకుండా.. సీఎంఆర్‌ఎఫ్ అండ

### 26 కుటుంబాలకు రూ.23.86 లక్షల సాయం.. చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే ఆరణి



తిరుపతి విద్య, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త

అనారోగ్యంతో ఆస్పత్రిలో చేరితే వైద్య ఖర్చుల కోసం అప్పులు చేయాల్సిన పరిస్థితి.. ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు ఇదో పెద్ద భారంగా మారుతోంది. ఇలాంటి కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్‌ఎఫ్) కొంత ఆర్థిక ఊరటనిస్తోందని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు తెలిపారు. ఆదివారం తన కార్యాలయంలో 26 మంది లబ్ధిదారులకు రూ.23.86 లక్షల విలువైన సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఖరీదైన వైద్యం ఆర్థికంగా ఇబ్బందులకు గురిచేస్తోందన్నారు. చికిత్స కోసం అప్పులు చేసే పరిస్థితుల్లో ఉన్న వారికి సీఎంఆర్‌ఎఫ్ ద్వారా అందే సాయం వైద్య ఖర్చుల భారాన్ని కొంత తగ్గిస్తోందని తెలిపారు. గత రెండున్నరేళ్లలో తిరుపతి నియోజకవర్గంలో సుమారు రూ.3 కోట్ల మేర సీఎంఆర్‌ఎఫ్ సాయాన్ని లబ్ధిదారులకు అందించినట్లు చెప్పారు.పేద, మధ్యతరగతి ప్రజల వైద్య అవసరాలకు ప్రభుత్వం అండగా నిలుస్తోందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. వైద్య ఖర్చుల్లో 50 నుంచి 80 శాతం వరకు ప్రభుత్వ సాయం అందుతోందన్నారు. కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నాయకులు పాల్గొన్నారు.

## వాడవాడలా గణేష్ విగ్రహాలు నిమజ్జనం



పుత్తూరురూరల్, సెప్టెంబరు 20 ప్రభాతవార్త:

పుత్తూరు పట్టణం, మండల పరిధిలోని పలు గ్రామీణ ప్రాంతాల్లో శ్రీ వినాయక చవితి ఉత్సవాలు సందర్భంగా 7వ రోజు గణేష్ విగ్రహాలు నిమజ్జనం కార్యక్రమాన్ని నిర్వహించారు. పలు చోట్ల మండపాల్లో ఏర్పాటు చేసిన వినాయక స్వామి విగ్రహాలకు ఉదయం ప్రత్యేక పూజలు, అలంకరణలు, అర్చనలు చేశారు. పట్టణంలో, గ్రామీణ ప్రాంతాల్లో వినాయక స్వామి విగ్రహాలను మంగళవాయిద్యాల నడుమ ప్రత్యేక పుష్పాలతో అలంకరించి పురవీధుల్లో ఊరేగించారు. అలాగే యువకులు రంగులు చల్లుకుంటూ జై భోలో గణేష్ మహరాజ్‌కిజై గణపతి బస్పా మోరియా అంటూ నినాదాలు చేస్తూ మండపాల వద్దఉట్లోత్సవం నిర్వహించారు. అన్నదానాలు కూడా చేపట్టారు. సాయంత్రం ఊరేగింపు నిర్వహించి నిమజ్జనం కార్యక్రమాన్ని చేపట్టారు.

## ఎంజీ ఫైర్స్ ఆధ్వర్యంలో లడ్డు వేలం పాట

పుత్తూరురూరల్, సెప్టెంబరు 20 ప్రభాతవార్త:

పుత్తూరు పట్టణంలోని మంచినీళ్ళగుంట వద్ద వినాయక చవితి సందర్భంగా ఏర్పాటు చేసిన వినాయక స్వామి మండపం ఆవరణలో ఆదివారం సాయంత్రం లడ్డు వేలం పాట నిర్వహించారు. పుత్తూరు పట్టణానికి చెందిన ఆర్.నారాయణ, బి.సుకన్య కుటుంబ సభ్యులు రూ.13 వేలకు వేలం పాటలో లడ్డుని దక్కించుకున్నారు. కుటుంబ సభ్యులకు యువత పూలమాల వేసి శాలువ కప్పి ఘనంగా సన్మానించారు.

# తిరుపతి డివిజన్

## రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా

### మిట్టపల్లి అశోక్ రెడ్డి



తిరుపతి రూరల్, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త

రాష్ట్ర రెవెన్యూ సర్వీసెస్ అసోసి యేషన్ రాష్ట్ర స్థాయి ఎన్నికలు ఆదివారం ఘనంగా నిర్వహించగా, సం ఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా మిట్టపల్లి అశోక్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నిక య్యారు. ఈ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరగగా, సభ్యుల సమగ్ర మద్దతుతో అశోక్ రెడ్డి బాధ్యతలు స్వీకరించడం విశేషంగా నిలిచింది. గతంలో రాష్ట్ర కార్యదర్శిగా సేవలందించిన అశోక్ రెడ్డి, రెవెన్యూ ఉద్యోగుల సమస్యల పరిష్కారం, హక్కుల సాధనలో చురుకైన పాత్ర పోషించారు. ఉద్యోగుల సంక్షేమం కోసం ఆయన చేసిన కృషి సంఘంలో మంచి గుర్తింపును తెచ్చిపెట్టింది. ఈ సందర్భంగా అశోక్ రెడ్డి మాట్లాడుతూ.. రెవెన్యూ ఉద్యోగుల సంక్షేమమే తన ప్రధాన లక్ష్యమని, వారు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు నిరంతరం శ్రమిస్తానని స్పష్టం చేశారు. ఉద్యోగుల హక్కుల పరిరక్షణలో సంఘాన్ని మరింత బలోపేతం చేయడానికి కట్టుబడి ఉంటానన్నారు.అశోక్ రెడ్డి రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ఎన్నికవ్వడం పట్ల పలువురు రెవెన్యూ అధికారులు, సంఘ నాయకులు, తోటి ఉద్యోగులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.

## భారీ వర్షానికి కూలిన గోడ..

### స్పందించిన తహశీల్దార్ దుద్దెల అమరేశ్వరి



చంద్రగిరి, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త:

స్థానిక ఇందిరమ్మ కాలనీలో శనివారం అర్థరాత్రి కురిసి భారీ వర్షానికి ఓ ఇంటి గోడ కూలిపోవడంతో పోటెత్తిన వరదనీరు ఇంటిని ముంచెత్తింది. ఇందిరమ్మ కాలనీకి చెందిన గంగులమ్మ ఇంటి గోడ వర్షం ధాటికి కూలి కొట్టుకుపోయింది. దీంతో వరదనీరు ఇంట్లోకి ప్రవేశించి ఇంట్లోని వస్తువులు తడిసి ముద్దచేశాయి. సమాచారం అందుకున్న తహశీల్దార్ దుద్దెల అమరేశ్వరి స్పందించి వీఆర్ఓ సిద్దయ్యను సంఘటనా స్థలికి పంపించారు. బాధితురాలిని విచారణ చేసి, ఈ ప్రాంతాన్ని పరిశీలించిన ఆయన గుట్టపై నుండి వచ్చిన వరదధాటికి ప్రమాదవశాత్తూ గోడకూలినట్లు నిర్ధారించారు. ఈ మేరకు నివేదిక రూపొందించి తహశీల్దార్‌కు అందజేయనున్నట్లు తెలిపారు. భవిష్యత్‌లో వరదనీటి తాకిడి లేకుండా పంచాయతీ ద్వారా తగిన చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. అదేవిధంగా బాధితురాలికి ప్రభుత్వ ఆర్థిక సహాయాన్ని కోరుతూ సిఫార్స్ చేయనున్నట్లు తెలిపారు.

## హోరెత్తిన గణేష్ నిమజ్జనోత్సవం

చంద్రగిరి, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త:



చంద్రగిరి మండల పరిధిలోని గ్రామగ్రామాణ, వాడవాడలా గణేష్ నిమజ్జనోత్సవాలు హోరెత్తాయి. వినాయకచవితి రోజున పల్లె పల్లెలో, వాడవాడలా కొలువుదీరిన విఘ్నేశ్వరుడి విగ్రహాలను ఆదివారం ప్రజలు కోలాహలంగా భాణాసంఛాపేళుళ్ళ నడుమ 7వ రోజు నిమజ్జనానికి తరలించారు. ఇందులో భాగంగా చంద్రగిరి ప్రజలు నూకలగుంటలో నిమజ్జనం చేయగా, నరశింగాపురంలోని మూడు విగ్రహాలను గ్రామ సమీప వ్యవసాయబావిలో నిమజ్జనం చేశారు. ఆరేపల్లి రంగంపేట ప్రాంత ప్రజలు కళ్యాణీ డ్యామ్‌లో గణేష్ నిమజ్జనం చేశారు.

### తెలుగు సినీ చరిత్రలో

## ఎన్నటికీ చెరగని ముద్ర అక్కినేని

తిరుపతి,సెప్టెంబర్ 20ప్రభాతవార్త:



తెలుగు సినీ జగత్తుకు చిరస్థాయిగా సేవలందించిన మహానటుడు పద్మ విభూషణ్ డాక్టర్ అక్కినేని నాగేశ్వరరావు అని రంగస్థలి రాయలసీమ ఛైర్మన్ గుండాల గోపీనాధరెడ్డి కొనియాడారు. అక్కినేని జయంతి వేడుకలను ఆదివారం ఉదయం తిరుపతిలో రాయలసీమ రంగస్థలి ఛైర్మన్ గుండాల గోపీనాథ్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా నాగేశ్వరరావు చిత్రపటానికి పూలమాల వేసి పుష్పాంజలి ఘటించారు. గుండాల గోపీనాథ్ రెడ్డి మాట్లాడుతూ "అక్కినేని నాగేశ్వరరావు తెలుగు సినీ చరిత్రలో ఎన్నటికీ చెరగని ముద్ర వేసిన మహానటుడు. ఆయన నటన నేటి తరానికి సైతం ఆదర్శప్రాయం" అన్నారు. ఆయన అందించిన కళా సేవలు, తెలుగు సినిమాకు చేసిన విశిష్ట సేవలు చిరస్మరణీయమైనవన్నారు. ఈ కార్యక్రమంలో రాయలసీమ రంగస్థలి కార్యదర్శి కేఎన్ రాజ, సభ్యులు తొండంనాటి సుబ్రహ్మణ్యం రెడ్డి, బీఎస్ ప్రసాద్, ఆర్‌ఎంఎస్ భాస్కర్, డీఎంకే గణేష్, పొన్నాల జేజీ రెడ్డి, రాంకుమార్, ఏఎన్ఆర్ ఫ్యాన్స్ అసోసియేషన్‌కు చెందిన కొట్టే సుబ్రహ్మణ్యం రెడ్డి, తులసిరామ్ నాయుడు, వాసు, చంగల్ రాయులు తదితరులు పాల్గొన్నారు.

## తాగునీరు...అన్నప్రసాదాలు అందాయా!

### సౌకర్యాలపై అదనపు ఈఓ ఆరా

తిరుమల,సెప్టెంబర్ 20 ప్రభాతవార్తప్రతినిధి:



అటు బ్రహ్మోత్సవాలు ఇటు పెరిగిన భక్తుల రద్దీ వెరసి తిరుమలలో మాఢవీధుల్లోని గ్యాలరీల్లో ఉన్న భక్తులకు అందుతున్న సౌకర్యాలపై టిటిడి అదనపు ఈఓవెంకయ్య చౌదరి ఆరా తీశారు. భక్తులతో మమేకమై వారిమధ్యలోనే ఉంటూ అందుతున్న సౌకర్యాలు, సేవలు, ఇతరత్రా సదుపా యాలపై తనిఖీ చేశారు. తనదైన శైలిలో భక్తుల్లో తానూ భక్తుడిగా ఆయన ఆప్యాయంగా భక్తులను పలకరించి సేవలపై ఆరాతీశారు.

# నేటి నుంచి మల్లాం...
# సుబ్రహ్మణ్యేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు

**-శిల్పకళా ప్రతీక...సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయం-జీవకళ ఉట్టిపడుతున్న దేవాలయం**




చిట్టమూరు, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త : మండలం మల్లాంలో స్వయంభువుగా వెలసిన శ్రీ వల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి ఆలయం ప్రాచీన శిల్పకళలకు ప్రతిరూపంగా నిలుస్తోంది. ఏడో శతాబ్దంలో నిర్మించిన ఈ ఆలయం శిల్పుల ప్రావీణ్యతకు అద్దం పడుతోంది. ఆలయాన్ని చోళ రాజు పాండ్య భూపతి నిర్మించాడు. 11వ శతాబ్దంలో కుళత్తోంగుడు దీనిని అభివృద్ధి చేశాడు. ఆలయంలో విగ్నేశ్వరుడు, కోమాలేశ్వరుడు, కాలభైరవుడు, కామాక్షి దేవి, వల్లీ దేవసేన, నటరాజు, విష్ణువు, చండికేశ్వరుడు విగ్రహాలు శిల్పుల శిల్ప కళకు శిల్పకళా వైభవాన్ని చాటుతున్నాయి.

**-చూపరులను కట్టిపడేసే చెక్కుచెదరని శతస్తంభ మండపం**

ఆలయ ప్రాంగణంలో స్వామి వారి శతస్తంభ కల్యాణ మండపానికి ఎంతో ప్రాచీన చరిత్ర ఉంది. ఈ మండపాన్ని కంచికి చెందిన ఆర్ముగం స్వామి, కుమారస్వామి అనే తండ్రి కొడుకులు నిర్మించారు. భారత భాగవత, రామాయణ ఇతిహాసాలను చిత్రీకరించి అత్యంత రమణీయంగా చెక్కారు. శిల్పి కుమారుడు తంజావూరులోని తన ప్రియురాలికి ఈ శత స్తంభ కళ్యాణ మండపాన్ని చూపేందుకు ఓ అర్ధరాత్రి అశ్వాలకు ఆయువు పోసి తూర్పు వైపునకు మరలి ఉన్న మండపాన్ని దక్షిణం వైపుకు మరల్చారు. కదిలిపోయే సమయంలో దానిని గమనించిన తండ్రి ఆర్ముగంస్వామి అశ్వాల ముందర కాళ్ళు నరికి, కొడుకుని చంపి తాను ఆత్మహత్య చేసుకున్నాడని ఇక్కడి శాసనాల ద్వారా తెలుస్తోంది. అందుకే మల్లాం గ్రామానికి తిరుగుడు



మల్లాం అని పేరు కూడా వచ్చినట్లు చరిత్ర ద్వారా తెలుస్తుంది. ఈ ఆలయం నిర్మించడానికి దారి తీసిన పరిస్థితులు తెలిపే విధంగా ఆలయ గోడలపై దేవ నాగరిక లిపితో 240 శాసనాలను చెక్కించారు.

**- ఆలయ స్థల చరిత్ర**

సుబ్రహ్మణ్యేశ్వర స్వామి మల్లాసుర, కొల్లాసుర యుద్ధానంతరం బ్రహ్మహత్య దోష పరిహారార్థం మల్లాం అనే ఈ ప్రాంతంలో ఘోర తపస్సు చేస్తుండగా, కొన్ని సంవత్సరాల తర్వాత స్వామివారిపై పుట్టలు పెరిగి చుట్టూ ముళ్ళపొదలు వ్యాపించాయి. స్వామివారి పుట్టపై దట్టంగా వెదురు బొంగులు పెరిగాయి. పాండ్య భూపతికి కళింగ యుద్ధం అనంతరం తమ పరివారంతో రాజ్యానికి తిరిగి వెళుతూ ఈ ప్రదేశంలో విశ్రమించాడు. అక్కడ దట్టంగా పెరిగిన వెదురు బొంగులను చూసి పల్లకీ చేయించుకోవాలని కోరికతో సేవకులతో వాటిని నరికించాడు.ఈ సమయంలో తపస్సు చేస్తున్న సుబ్రహ్మణ్యేశ్వర స్వామి రెండు చేతులు తెగిపోయాయి. సేవకులు జరిగిన విషయాన్ని రాజు గారికి తెలిపారు. వెంటనే పాండ్యభూపతికి రెండు కళ్ళు కనిపించకుండా పోయాయి. అదే రోజు రాజుకి స్వామి వారు స్వప్నంలో కనిపించి తన చేతులు తెగిపడిన చోటే తనకు ఆలయాన్ని నిర్మించాలని సూచించారు. స్వప్నం నుంచి తేరుకున్న రాజుకు ఉదయాన్నే కళ్ళు కనిపించాయి. స్వామి వారి ఆజ్ఞ ప్రకారం ఆలయం కట్టించి ఇప్పటివరకు మయూర ఆగమ శాస్త్ర ప్రకారం ఏటా 11 రోజుల పాటు బ్రహ్మోత్సవాలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది.సంతానం లేని వారు ధ్వజారోహణం రోజున కొడిముద్ద ప్రసాదం తీసుకుంటే తప్పక సంతానం కలుగుతుందని భక్తుల ప్రగాఢ నమ్మకం. ఇందుకోసం తమిళనాడు, కర్ణాటక, తెలంగాణ తదితర ప్రాంతాల నుంచి భక్తులు వచ్చి కొడిముద్దను స్వీకరిస్తారు. ఆలయ శతస్తంభ కళ్యాణ మండపంలో వివాహాలు చేసుకున్న దంపతులు సుఖసంతోషాలతో ఉంటారని భక్తుల నమ్మకం. ఆలయంలో కుజదోష నివారణ పూజలు చేయడం వల్ల దోషం పూర్తిగా పోతుందని చరిత్ర చెబుతోంది.

**- నేటి నుంచి బ్రహ్మోత్సవాలు ప్రారంభం**

చిట్టమూరు మండల పరిధిలోని మల్లాం గ్రామంలో శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు సోమవారం నుంచి ప్రారంభమవు తాయని ఆలయ కమిటీ చైర్మన్‌కామిరెడ్డి మునిశేఖర్‌రెడ్డి తెలిపారు. 21న అంకురార్పణ, విఙ్ఞేశ్వర పూజ, 22న మధ్యాహ్నం అన్నదానం, ధ్వజారోహణం, 26న పాలాభిషేకం, నంది సేవ, 27న రథోత్సవం, 28న షణ్ముఖ స్వామి కళ్యాణం, 29న కళ్యాణ రాయభారం, 30న శ్రీవల్లి దేవసేన సుబ్రహ్మణ్యేశ్వరుని కళ్యాణం అక్టోబర్ 1న వసంతోత్సవం, 2న అలకలదోపు, 3నఏకాంత సేవతో బ్రహ్మోత్సవాలు ముగియనున్నాయి.

## కోదండరాముడు కలియుగదేవుడు

**-హనుమంతునిపై భక్తుల కటాక్షం**



తిరుమల,సెప్టెంబర్ 20ప్రభాతవార్తప్రతినిధి: కలియుగ ప్రత్యక్ష దైవం వేంకటేశ్వరస్వామి సాలకట్ల బ్రహ్మోత్సవాల్లో ఆదివారం ఉదయం మలయప్పస్వామి కోదండరాముని అలంకారంలో హనుమంత వాహనంపై భక్తులకు దివ్యదర్శనమిచ్చారు. వాహనం ముందు గజరాజులు గంభీరంగా నడుస్తుండగా, భక్తజన బృందాల భజనలు, కోలాటాలు, జీయ్యంగార్ల ఘోష, మంగళవాయిద్యాల నడుమ హనుమంత వాహనసేవ భక్తి పారవశ్యంతో వైభవంగా సాగింది. భక్తులు అడుగడుగునా కర్పూర హారతులు సమర్పిస్తూ “గోవిందా... గోవిందా” అంటూ స్వామివారిని దర్శించుకున్నారు. రామావతారంలో తన పరమభక్తుడైన హనుమంతునిపై విహరిస్తూ భక్తులకు దర్శనమిచ్చారు. భక్తులలో అగ్రగణ్యుడైన హనుమంతుడు భగవంతునిపై అచంచలమైన భక్తి, సేవాభావం, శరణాగతికి ప్రతిరూపంగా నిలుస్తాడు. గురుశిష్యులైన శ్రీరాముడు, హనుమంతుల దివ్యసంబంధం భక్తి, జ్ఞానం, సేవాతత్వాల సమన్వయాన్ని చాటిచెబుతుంది. ఈ వాహనసేవలో పెద్దజీయర్‌స్వామి, చిన్నజీయర్ స్వామి, టిటిడి ఛైర్మన్ బి.ఆర్.నాయుడు, ఈఓ ముద్దాడ రవిచంద్ర,బోర్డు సభ్యులు శాంతారాం, నందమూరి వసుంధర, వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి, సుచిత్ర ఎల్లా, టిటిడి అదనపు ఈఓ వెంకయ్య చౌదరి, తిరుపతి జిల్లా ఎస్పీ లంకెల సుబ్బరాయుడు ,టిటిడి సివిఎస్ఓ మురళీకృష్ణ ,ఆలయ పారుపత్తేదార్ హిమత్‌గిరి తదితరులు పాల్గొన్నారు.

## సింగపూర్ కళాబృందాల నృత్యనీరాజనం

ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:



శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాల్లో ఆదివారం ఉదయం హనుమంత వాహనసేవలో భక్తి, సంగీతం, నృత్యం, సంప్రదాయ కళారూపాలు ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్నాయి. దేశంలోని వివిధ రాష్ట్రాలే గాక సింగపూర్ నుండి విచ్చేసిన 25 కళాబృందాలు తమ ప్రాంతాల విశిష్ట సంప్రదాయ కళారూపాలను ప్రదర్శించాయి. కళాకారులు నృత్య, గాన, వాద్య ప్రదర్శనలతో తమ ప్రాంతాల సాంస్కృతిక వైభవాన్ని చాటిచెప్పారు. కళాకారుల నృత్య విన్యాసాలు, గానాలాపనలు, వాద్య నినాదాలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఆదివారం రోజు 10 రాష్ట్రాలు, సింగపూర్‌కు చెందిన 25 కళాబృందాల నుండి మొత్తం 681 మంది కళాకారులు పాల్గొని తమ కళానైపుణ్యాన్ని ప్రదర్శించారు. హనుమంత వాహనసేవలో విశేష ప్రతిభ కనబరిచిన నాలుగు కళాబృందాలను టిటిడి ఈఓ ముద్దాడ రవిచంద్ర శాలువాతో సన్మానించారు. అప్సరసలే ఆనాడు పాలసముద్రంలో శ్రీమహావిష్ణువును తమ నాట్య భంగిమలతో ప్రసన్నం చేసుకున్నారు. ఈ రీతిలో నేడు భక్తితో జనులు తమ కళాప్రదర్శ నలతో భగవంతుడ్ని ప్రసన్నం చేసుకుంటున్నామనే తన్మయత్వంతో అద్భుతంగా ప్రదర్శనలిస్తున్నారు.

## గణనాధునికి కస్పాపురం దేవస్థానంచే పట్టువస్త్రాల సమర్పణ



కాణిపాకం,సెప్టెంబర్ 20 ప్రభాతవార్త: కాణిపాకం దేవస్థానంలో జరుగుతున్న స్వామివారి బ్రహ్మోత్సవాలలో భాగంగా ఆదివారం కస్పాపురం నెట్టికంఠ ఆంజనేయస్వామివారి దేవస్థానం తరపున నూతన పట్టువస్త్రాలను సమర్పించారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా రాష్ట్రంలోని పలు ప్రముఖ ఆలయాల నుండి స్వామి, అమ్మవార్లకు పట్టు వస్త్రాలను సమర్పించడం గత కొన్నేళ్ళుగా ఆనవాయితీగా వస్తోంది. ఈమేరకు నెట్టకంఠ ఆంజనేయస్వామి దేవస్థానం ఈఓ విజయరాజు ఆధ్వర్యంలో ఆలయ అధికారులు, అర్చకులు, వేదపండితులు ఆదివారం ఉదయం కాణిపాకం ఆలయం చేరుకుని స్థానిక దేవస్థానం అతిథిగృహం నుండి పట్టువస్త్రాలను ఊరేగింపుగా ఆలయానికి తీసుకువచ్చి స్వామివారికి సమర్పించారు. వారికి ఆలయ ఈఓ కె.పెంచల కిషోర్, అర్చకులు రాజగోపురం వద్ద ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం పట్టువస్త్రాలను స్వామివారి ఎదుట వుంచి ప్రత్యేక పూజలు చేశారు. అలాగే ఈఓ, అర్చకులకు స్వామివారి దర్శనానంతరం వేదాశీర్వచనం చేసి స్వామివారి శేషవస్త్రాలను, చిత్రపటాలను,ప్రసాదాలను అందజేశారు. ఈకార్యక్రమంలో కాణిపాకం ఆలయ ఏఈఓలు ధనపాల్, ధనుంజయ, కస్పాపురం ఆలయ ఏఈఓ వెంకటేశ్వరుడు,సూపరెండెంట్‌లు వాసు, కోదండపాణి, టెంపుల్ ఇన్స్‌పెక్టర్‌లు బాలాజినాయుడు, రవి, కస్పాపురం దేవస్థానం అధికారులు, సిబ్బంది, అర్చకులు, వేదపండితులు పాల్గొన్నారు.

## గణనాధునికి వైభవంగా గ్రామోత్సవం



కాణిపాకం, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త: కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయకస్వామివారి దేవస్థానంలో జరుగుతున్న స్వామివారి వార్షిక బ్రహోత్మత్స వాల్లో భాగంగా ఆదివారం జరిగిన గజవాహనసేవ సందర్భంగా ఉదయం సిద్ధిబుద్ధి సమేత గణనాధునికి ఘనంగా గ్రామోత్సవం నిర్వహించారు. ఈసందర్భంగా ఉదయం యాగశాలలో అర్చకులు యాగమూర్తికి శాస్త్రోక్తంగా ప్రత్యేకపూజలు నిర్వహించారు. అలాగే అలకంరించిన సిద్ధి బుద్ధి సమేత గణనాధుని ఉత్సవమూర్తులను ప్రత్యేకపల్లకిపై వుంచి మంగళ వాయిద్యాల నడుమ గ్రామ పురవీధుల గుండా ఘనంగా ఊరేగించారు. ఈసందర్భంగా భక్తులు స్వామి, అమ్మవార్లకు మొక్కులు తీరు చ్చకున్నారు. ఈకార్యక్రమంలో ఆలయ ఈఓ కె.పెంచల కిషోర్, ఆలయ ప్రధాన అర్చకులు సోమశేఖర్ గురుకుల్, ఏఈఓ ధనపాల్ లతో పాటు ఉత్సవ ఉభయదారులు పాల్గొన్నారు.

## రథోత్సవానికి భారీ ఏర్పాట్లు: ఆలయ ఈఓ






కాణిపాకం, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త: కాణిపాకం దేవస్థానంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాలో భాగంగా సోమవారం జరుగనున్న రథోత్సవంకు భారీ ఏర్పాట్లు చేసినట్లు ఆలయ ఈఓ కె.పెంచల కిషోర్ తెలిపారు.ఆదివారం ఆయన ప్రభాతవార్తతో మాట్లాడుతూ కాణిపాకం దేవస్థానంలో సోమవారం రథోత్సవంను అంగరంగ వైభవంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా భక్తులందరికి త్వరితగతిన స్వామివారి దర శ్శనం కల్పించేందుకు ఆలయంలో వేర్వేరుగా ప్రత్యేక క్యూలైన్లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. దీనితో పాటు ప్రధాన ఆలయంలో వివిధ రకాల పుష్పాలతో ప్రత్యేకాలంకరణ చేపడుతున్నట్లు తెలిపారు. ఉదయం ఉభయదారులచే రథంకు ప్రత్యేకపూజలు నిర్వహించనున్నట్లు తెలిపారు. తిరిగి స్వామివారి రథోత్సవం మధ్యాహ్నం ప్రారంభమవుతుందని చెప్పారు. ఈసందర్భంగా ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండా భారీ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. రథోత్సవం సందర్భంగా తరలివచ్చే భక్తులకు అన్నదాన భవన్‌లో ఉదయం నుండి రాత్రి వరకు ఉచిత భోజన వసతి నిరంతరాయంగా కల్పిస్తున్నట్లు తెలిపారు.

## హనుమంతుడిపై రాముడు... గజరాజుపై గోవిందుడు

**- బ్రహ్మోత్సవాల్లో ఆరవ రోజు భక్తి వైభవం**



తిరుపతి రూరల్, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త : తుమ్మలగుంట శ్రీ కళ్యాణ వేంకటేశ్వరస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు ఆరవ రోజు ఆదివారం భక్తిరసంతో నిండిన వేడుకల మధ్య ఘనంగా కొనసాగాయి. ఉదయం హనుమంత వాహనంపై, రాత్రి గజ వాహనంపై స్వామివారు పురవీధుల్లో విహరిస్తూ భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం శ్రీరామచంద్రుని అలంకారంలో స్వామివారు హనుమంత వాహనంపై ఊరేగి భక్తులను పరవశింపజేశారు. హనుమంతుడి అచంచల భక్తి, సేవా తత్వాన్ని ప్రతిబింబించేలా నిర్వహించిన ఈ సేవలో భక్తులు భారీగా పాల్గొన్నారు. కోలాటాలు, భజనలతో ఊరేగింపు ఆధ్యాత్మిక వాతావరణాన్ని సృష్టించింది. రాత్రి గజ వాహనంపై గోవిందుని రూపంలో స్వామివారు రాజసంగా దర్శనమిచ్చారు. గజేంద్రమోక్ష ఘట్టాన్ని స్మరింపజేస్తూ సాగిన ఈ వాహనసేవలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని ˇగోవింద.. గోవింద..నామస్మరణతో ప్రాంతాన్ని మార్మోగించారు. విద్యుత్ దీపాలతో అలంకరించిన ఆలయం, మాడ వీధులు ఉత్సవ శోభను మరింత పెంచాయి.

**వసంతోత్సవం కోలాహలం:**

సాయంత్రం వసంతోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. సుగంధ ద్రవ్యాలు కలిపిన నీటిని చల్లుకుంటూ భక్తులు ఆనందోత్సాహాలతో పాల్గొన్నారు. అనంతరం జరిగిన ఊంజల్ సేవ భక్తులను ఆకట్టుకుంది. టీటీడీ అన్నమాచార్య ప్రాజెక్టు కళాకారుల గాత్ర కచేరీ, వివిధ వేషధారణలతో కళాకారుల ప్రదర్శనలు విశేషంగా అలరించాయి. గజ వాహన సేవలో దేవతా రూపాలు ధరించిన కళాకారులు, నృత్యకారుల విన్యాసాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

**భక్తులకు ఉచిత భోజనం:**

బ్రహ్మోత్సవాల సందర్భంగా భక్తులు, కళాకారులకు ఉచిత భోజన సదుపాయం కల్పిస్తున్నారు. ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త, ప్రభుత్వ మాజీవిప్ డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాట్లు జరుగుతున్నాయి. భోజన నాణ్యతను ఆయన స్వయంగా పరిశీలించారు. ఈ కార్యక్రమాల్లో చెవిరెడ్డి లక్ష్మి, ఈఓ నల్లందుల సుబ్బరామిరెడ్డి, అర్చకులు, వేద పాఠశాల ప్రిన్సిపల్ బ్రహ్మాజీ శర్మ, భక్తులు పాల్గొన్నారు.

# సూళ్ళూరుపేట డివిజన్

## గాయత్రి నగర్‌లో దొంగలు హల్ చల్



సూళ్లూరుపేట, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త: సూళ్లూరుపేట సమీపంలోనికి పోలూరు పంచాయతీ పరిధిలోగల గాయత్రి నగర్‌లో శనివారం అర్ధరాత్రి దొంగలు హల్ చల్ చేశారు. ముసుగులు ధరించి నలుగురు దొంగలు గాయత్రి నగర్లో ప్రవేశించినట్లు సిసి కెమెరాల్లోరికార్డు అయింది. మూడు ఇళ్లలో మీరు చోరీకి ప్రయత్నించారు.ఒక ఇంట్లో వారు ఎవరు లేకపోవడంతో ఆ ఇంట్లో ప్రవేశించి బీరువాను పగులగొట్టి అందులోని నల్లె వేల రూపాయలు నగదు, డైమండ్ సెట్ ఒకటి, బంగారు కమ్మలు ఒక సెట్, చిన్నపిల్లల ఉంగరాలు ఆరు, వెండి వస్తువులు చోరీకి గురైనట్లు బాధితుడు రమేష్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. రమేష్ శ్రీహరికోటలో ఉద్యోగ పనిచేస్తున్నారు. వినాయక చవితి పండగ సందర్భంగా స్వగ్రామం గిద్దలూరుకు వెళ్లిన సందర్భంగా ఈ ఘటన చోటు చేసుకుంది. అలాగే గాయత్రి నగర్‌లోని మరో అపార్ట్మెంట్లో వీరు ప్రవేశించి ఓ మోటార్ బైక్‌ను చోరీ చేసి తీసుకువెళ్లారు. మరో రెండిళ్లలో వీరు చోరీకి యత్నించినట్లు సమాచారం. ఈ సమాచారం తెలిసిన వెంటనే ఎస్సై అజయ్ కుమార్ సంఘం చేరుకుని విచారణ ప్రారంభించారు. వరుస చోరీలతో గాయత్రి నగర్‌లో ప్రజలు భయభ్రాంతులకు గురయ్యారు. అలాగే పట్టణంలో కూడా ఇటువంటి చోరీలు జరిగే అవకాశాలు ఉండడంతో పోలీసులు రాత్రి వేళల్లో గస్తీ పెంచవలసిన అవసరం ఉందని ప్రజలు కోరుతున్నారు.

## మాజీ ఎమ్మెల్యే మణెయ్యకు పరామర్శ



సూళ్లూరుపేట, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త : మాజీ శాసనసభ్యులు మదనంబేటి మణెయ్య ఇటీవల తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. ఈ నేపథ్యంలో నెల్లూరు అపోలో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మణెయ్యను సూళ్లూరుపేట ఏఎంసీ చైర్మన్ ఆకుతోట రమేష్ పరామర్శించి క్షేమ సమాచారాలు తెలుసుకున్నారు. త్వరగా కోలుకొని ప్రజా జీవనంలోకి తిరిగి సంపూర్ణ ఆరోగ్యంతో అడుగు పెట్టాలని రమేష్ మణెయ్య కోరారు.

## కాళంగినదిలో గుర్తు తెలియని మృతదేహం

సూళ్లూరుపేట, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త: సూళ్లూరుపేటలోని శ్రీ చెంగాలమ్మగుడి సమీపంలోని కాళంగినదిలో గుర్తుతెలియని మృతదేహాన్ని ఆదివారం పోలీసులు కనుగొన్నారు. మృతుని వయస్సు 35 సంవత్సరాల నుంచి 40 సంవత్సరాలలోపు ఉంటుంది. కాళంగి నదిలోస్నానం చేసేందుకు వెళ్లి ప్రమాదవశాత్తు మృతి చెందడా లేదా మరి ఏదైనా కారణం ఉందా అనే అంశంపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుని దుర్మరణం

సూళ్లూరుపేట, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త: సూళ్లూరుపేటకు సమీపంలోని జాతీయ రహదారిపై ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదం ప్రమాదంలో కేసీఎన్ గుంట గ్రామానికి చెందిన గురుకుల వెంకటేశ్వర్లు (30) అనే యువకుడు దుర్మరణం పాలయ్యాడు. రహదారి పక్కనే ఉన్న కూరగాయల అంగడిలో కూరగాయలు కొనుక్కొని రోడ్డు దాటుతుండగా చెన్నై నుంచి నెల్లూరు వైపువెళ్తున్న లారీ ఢీకొంది. ఈ ప్రమాదంలో వెంకటేశ్వర్లు అక్కడికక్కడే మృతి చెందారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం స్థానిక ప్రభుత్వాసుపత్రికి తరలించి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## నెమలి ఈకపై శ్రీవారి చిత్రం



శాంతిపురం, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త: తిరుమల శ్రీవారి బ్రహ్మోత్సవాల సందర్భంగా శాంతిపురం మండలం రాళ్ల బూదుగూరు కు చెందిన బి ఎం సురేష్ కుమార్ నెమలి ఈకపై శ్రీవారి చిత్రపటాన్ని రూపొందించాడు. చిత్ర కారుడు అయిన సురేష్ కుమార్ ఇదివరకే పలు వెరైటీ చిత్రాలను రూపొందించి ఎంతగానో ఆకట్టుకున్నాడు. ఇతని ప్రతిభను స్థానికులు అభినందించారు.

**అంతర్రాష్ట్ర దొంగల ముఠా అరెస్ట్**

## రూ. 90 లక్షల చోరీ సొత్తు స్వాధీనం




పులిచెర్ల, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త: కల్లూరు పోలీస్‌స్టేషన్ పరిధిలో వరుస చోరీలకు పాల్పడుతున్న ఐదుగురు సభ్యుల అంతర్రాష్ట్ర దొంగల ముఠాను పోలీసులు అరెస్ట్ చేశారు. వారి నుంచి సుమారు రూ.90 లక్షల విలువైన బంగారు, వెండి ఆభరణాలతో పాటు మూడు ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. నాలుగు వరుస చోరీ కేసులను ఛేదించినట్లు పోలీసులు తెలిపారు. కల్లూరు పంచాయతీ పుంగనూరు రోడ్డులోని శ్రీకృష్ణ జ్యువెలరీస్‌లో జూలై 17న షాపు తాళాలు పగులగొట్టి సుమారు 314 గ్రాముల బంగారం, 20 కిలోల వెండి ఆభరణాలను దొంగిలించిన ఘటనపై కేసు నమోదైంది. ఈ కేసుతో పాటు జయలక్ష్మిపురం, నెల్లెపల్లి, దిగువమాఘం గ్రామాల్లో జరిగిన మరో మూడు చోరీ కేసులపై పోలీసులు దర్యాప్తు చేపట్టారు.జిల్లా ఎస్పీ తుషార్ డూడి, ఐపీఎస్ ఆదేశాల మేరకు చిత్తూరు డీఎస్పీ జె. వెంకట నారాయణ పర్యవేక్షణలో కల్లూరు సీఐ ఎం. జయరామయ్య, ఎస్ఐ యు. వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాలు సీసీ కెమెరాలు, సాంకేతిక ఆధారాలు, మానవ నిఘా ద్వారా దర్యాప్తు చేపట్టాయి. ఈ క్రమంలో శనివారం పాలసముద్రం మండలం దీనబంధాపురం గ్రామ సమీపంలో ఐదుగురు నిందితులను అరెస్ట్ చేశారు. నిందితుల నుంచి 404 గ్రాముల బంగారు ఆభరణాలు, 17 కిలోల వెండి వస్తువులు, మూడు ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు.ప్రధాన నిందితుడు ఆర్. దినేష్‌పై ఇప్పటికే 18 దొంగతనం కేసులు ఉన్నట్లు పోలీసులు వెల్లడించారు. మరో నిందితుడు బాలయ్య చిరంజీవిపై నాలుగు కేసులు ఉండగా, అందులో హత్య కేసు కూడా ఉన్నట్లు తెలిపారు.చోరీ చేసిన బంగారం, వెండి వస్తువుల్లో కొంత భాగాన్ని వేలూరు, చెన్నై ప్రాంతాల్లో విక్రయించి వచ్చిన నగదును వ్యక్తిగత అవసరాలకు, విలాసాలకు ఖర్చు చేసినట్లు విచారణలో వెల్లడైనట్లు పోలీసులు తెలిపారు.అంతర్రాష్ట్ర దొంగల ముఠాను అరెస్ట్ చేసి వరుస చోరీ కేసులను ఛేదించడంతో పాటు భారీగా చోరీ సొత్తును రికవరీ చేసిన కల్లూరు పోలీస్‌స్టేషన్ సిబ్బంది, క్రైమ్ పార్టీ బృందాన్ని ఎస్పీ తుషార్ డూడి ప్రత్యేకంగా అభినందించారు.

## చిరు సత్కారం... మీలో మరింత ఉత్సాహం



వెంకన్న సాలకట్ల బ్రహ్మోత్సవాల్లో సేవలందిస్తున్న శ్రీవారి ఆలయ అర్చకులు, వేదపారాయణదారులు, ఇతర సిబ్బంది, పోటు సిబ్బంది, వాహన బేరర్లు, మేళం సిబ్బందికి ఆదివారం వస్త్ర బహుమానం జరిగింది. రాజ్యసభ సభ్యుడు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, టిటిడి బోర్డు సభ్యురాలు,ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి కలిసి ఈ వస్త్ర బహుమానాన్ని అందజేశారు.

**ప్రభాతవార్త-తిరుమల**

## శ్రీవారి సేవలో వసుంధర



తిరుమల, సెప్టెంబరు 20 ప్రభాతవార్త: నటుడు, ఎమ్మెల్యే బాలకృష్ణ సతీమణి వసుంధర, తిరుమలలో శ్రీవారి శాలకట్ల బ్రహ్మోత్సవాలలో ఆరవ రోజు జరిగిన స్వర్ణ రథయాత్రలో పాల్గొన్నారు. ఈ రథయాత్ర సందర్భంగా వసుంధర ని ఎస్‌విబిసి ఛైర్మన్ శ్రీధర్‌వర్మ కలిసి ఆమె ఆశీర్వాదాలు పొందారు. శ్రీధర్ వర్మకి వసుంధర ఎస్విబిసి ఛైర్మన్‌గా ఎన్నికైనందుకు శుభాకాంక్షలు తెలిపి ఆయనను అభినందించారు. అలాగే ఎస్వీబీసీ ఛైర్మన్ శ్రీధర్ వర్మ కుటుంబ యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆశీస్సులు మీ కుటుంబానికి ఎల్లప్పుడూ ఉండాలని శ్రీధర్ వర్మ ఆకాంక్షించారు.

## వినాయకుడి లడ్డూకు రూ.1.11 లక్షల ధర



తిరుపతి రూరల్, సెప్టెంబరు 20 ప్రభాతవార్త: తిరుపతి రూరల్ మండలం తనపల్లె పంచాయతీ నల్లమానికాల్వ గ్రామంలో వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా ఆదివారం సాయంత్రం నిర్వహించిన లడ్డూ వేలం పాట ఎంతో ఉత్సాహంగా సాగింది. గ్రామస్తులు పోటా పోటీగా వేలంలో పాల్గొన్నారు. చివరకు గ్రామ పరిధిలోని నవీన్ వెంచర్స్‌లో నివాసముంటున్న సతీష్ రూ.1,02,000లకు పాట పాడి లడ్డూను దక్కించుకున్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు సతీష్‌ను సన్మానించి లడ్డూను అందజేశారు.

21CTR6:21CTR6.qxd 9/20/2026 11:02 PM Page 1



# నిమ్మజ్జనానికి బయలుదేరిన వినాయకులు







శ్రీకాళహస్తి, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త

శ్రీకాళహస్తి పట్టణంలో ఏర్పాటు చేసిన వినాయక ప్రతిమలను నిమజ్జనానికి ఆదివారం బయలుదేరారు. పట్టణంలోని పలు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన వినాయకులను ఏడవ రోజు నిమజ్జనానికి కమిటిలు నిర్ణయించారు. ఈ నేపథ్యంలో మాజీ కౌన్సిలర్ ఉత్తరాజి శరవణ కుమార్ పర్యవేక్షణలో కావమ్మగుడి వీధిలో ఏర్పాటు చేసిన వినాయకుని నిమజ్జనానికి జయరామారావువీధిలోని ఓ థియేటర్ నుంచి అంగరంగ వైభవంగా ప్రారంభించారు. కాగా ప్రతిసారి భక్తుల్ని ఆకట్టుకునే పెండ్లిమండపం వద్ద వినాయకుని యువకులు నిమజ్జనానికి ప్రారంభించారు. అలాగే సన్నిధివీధి శ్రీరామమందిరం వద్ద గల వినాయక విగ్రహాన్ని నిమజ్జనానికి ప్రారంభించారు. కొండమిట్టలోని వినాయకుని ఊరేగింపు సందర్భంగా యువకులు ఆడుతూ పాడుతూ మేళ తాళాలు, తప్పెట్ల మోతతో డప్పుల మోతతో ముందుకు సాగారు. నగరి వీధి, బజారువీధి, తేరువీధి, నెహ్రూవీధుల మీదుగా ఊరేగింపులు సాగాయి. భారీ ఎత్తున బాణ సంచా కాలుస్తూ ముందుకు సాగారు. కావమ్మ గుడి వద్దఊరేగింపులో శరవణతో పాటు మాజీ ఎంఎల్ఏ మధుసూధనరెడ్డి కుమారుడు బియ్యపు ఆకర్షరెడ్డి, కంతా ఉదయ్‌కుమార్, సురేష్, విజయకుమార్‌రెడ్డి, బాలాజి, కిరణ్, గోకుల్, మహేష్, అనిల్, వెంకీ, హరిప్రసాద్, జీవన్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరకుండా అర్బన్ సిఐ వెంకటేష్ పర్యవేక్షణలో ఆయన సిబ్బంది బందోబస్తును ఏర్పాటు చేసారు.

**నిజ్జనానికి తిప్పలు:**

శ్రీకాళహస్తిలోని వినాయకుల నిమజ్జనానికి ముఖ్యంగా పెద్ద విగ్రహాలను నిమజ్జనానికి తెలుగుగంగ కాలువ సింగమాల వద్ద అవకాశం కల్పించారు. అయితే మూడు రోజులుగా తెలుగుగంగ కాలువలో నీటిని అపివేసారు. దాంతో కాలువలో నీరు లేకపోవటంతో పెద్ద బొమ్మలను నిమజ్జనం చేయటానికి నిర్వాహకులు తిప్పలు పడుతున్నారు. పట్టణంలోని కోనేరుల్లో నిమజ్జనం చేయాలంటే కాలుష్యం. అనుమతి లేకపోవటంతో పరిస్థితి ఆగమ్యగోచరంగా మారింది.

# తిరుపతి డివిజన్

## పేటలో వైభవంగా వినాయక నిమజ్జనం



ఏర్పేడు, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త

ఏర్పేడుమండలంలోని పాపానాయుడుపేటలో ఏడు రోజుల పాటు నిర్వహించిన వినాయక చవితి కార్యక్రమాలు ముగింపు సందర్భంగా ఆదివారం పేటలో ఏర్పాటు చేసిన వినాయకుని నిమజ్జనం కార్యక్రమాలను భారీ ఎత్తున ఏర్పాటు చుసారు. నిర్వాహకులు భారీ ఎత్తున ఏర్పాటు చేసారు. నిమజ్జనం ఆకట్టుకునే రీతిలో కేరళ పంచవాయిద్యాలను ఏర్పాటు చేసారు. ఒడలు గగూర్పాటు కల్పించే రీతిలో యువకులు నృత్యాలు ఏర్పాటు చేసారు. యువకులు ఆనందోత్సాహాలతో నాట్యాలుచేస్తూ ముందుకు సాగారు. ఈ సందర్భంగా ఉత్సవంతో పాటు ప్రసాదాలను వితరణ ఏర్పాటుచేసారు. ఇందుకు ప్రత్యేక కమిటిని నియమించి ఊరేగింపు నిర్వహించారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు



తొట్టంబేడు, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త

శ్రీకాళహస్తి చెన్నై ప్రధాన మార్గంలోని బీడీకార్మికుల కాలనీ వద్ద ఓ మధ్యవయస్కుడు రోడ్డు ప్రమాదంలో గాయపడి అపస్మారక స్థితిలో ఉన్నట్లు ప్రజలు గుర్తించారు. ఆదివారం ఆతను ఎక్కడి నుంచి వస్తున్నాడో వెళుతున్నాడో కానీ ఆతను పయనిస్తున్న ద్విచక్రవాహనం అదుపుతప్పినట్లు ఉంది. ఆతని తలకు బలమైన రక్తగాయమైంది. ఆతను ప్యాంటు గళ్ళ షర్టు ధరించి ఉన్నాడు. సంఘటన సమాచారం అందిన వెంటనే 108 సిబ్బంది గాయపడిన ఆతన్ని శ్రీకాళహస్తి ఆసుపత్రికి తరలించారు.

# కండలేరు ఖాళీ: వరుణునికి లేదు రైతులపై జాలి

## ఆగిన గంగ: రైతుల్లో బెంగ



శ్రీకాళహస్తి, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త

తిరుపతి, పొట్టిశ్రీరాములు నెల్లూరుజిల్లాలకు సాగునీరు, తాగు నీరు అందించే తెలుగుగంగ పథకం ప్రధాన జలాశయం కండలేరు నీరులేక ఖాళీ అయ్యింది. దాంతో మూడు రోజులుగా తెలుగుగంగ ఆగింది. అన్నదాతలపై వరుణుడు జాలి చూపలేదు. దాంతో వ్యవసాయం ఎత్తభారంగా మారింది. ఆగిన తెలుగుగంగతో రెండు జిల్లాల్లో తెలుగుగంగ పథకం కింద వ్యవసాయం చేసే అన్నదాతల్లో బెంగ చోటు చేసుకుంది ఖరీఫ్ సీజన్‌లో పండించే పంట 50శాతం ఒబ్బిడి జరగలేదు. కోత దశలో తుఫాను వర్షం రైతులను కన్నీటికి గురి చేస్తుంది. ఉత్తరాంధ్రాను వర్షాలుముంచెత్తి ముంచుతుంటే వరుణుని కరుణ లేక దక్షిణాంధ్ర మంచినీరు, సాగునీటి కోసం పరితపిస్తుంది. సాధారణంగా ఈ ప్రాంతాల్లో వర్షాలు ఈశాన్య రుతుపవనాలతో అక్టోబర్ నుంచి డిసెంబర్ వరకు విస్తారంగా కురుస్తాయి. ఈ ఏడాది ఆగస్టు, సెప్టెంబర్ మాసాల్లో కురవాల్సిన వర్షాలు కురువలేదు. దాంతో ఈ ప్రాంతాలకు ప్రాణాధారమైన వర్షం లేక జలాశయాలు ఎండిపోతున్నాయి.

**గంగజలాశయాలు ఖాళీ:**

రాయలసీమలోని చిత్తూరు, నెల్లూరుజిల్లాలో దుర్భిక్ష పరిస్థితిని గమనించిన నాటి ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు తెలుగుగంగను పైప్‌లైన్ ద్వారా చెన్నైకు అందించే పథకాన్ని గ్రావీటిపై తరలించటానికి దీని ద్వారా వర్షాభావ పరిస్థితిని ఎదుర్కొంటున్న నెల్లూరు, తిరుపతి జిల్లాలకు సాగునీరు, పుణ్యక్షేత్రాలైన తిరుపతి శ్రీకాళహస్తికి మంచినీరు అందించుటకు రూపకల్పన చేసి అమలు చేసారు. దీని ద్వారా 3.75లక్షల ఎకరాలకు సాగునీరందించుటకు తెలుగుగంగ పథకాన్ని రూపొందించారు. ఇందులో 54వేల ఎకరాలు తిరుపతి జిల్లాలోని శ్రీకాళహస్తి, సత్యవేడు నియోజకవర్గాలకు మూడులక్షలకు పైగా నెల్లూరు జిల్లాలోని ప్రాంతాలకు సాగునీరందించుటకు రూపకల్పన చేసారు. అయితే గత నాలుగేళ్ళుగా సుమారు 35 టిఎంసిల నీటిని సాగుకు, చెన్నైకు మంచినీటిని అందించారు. ఈ ఏడాది జలాశయాలు అండుగంటి పోయాయి. తెలుగుగంగ పథకానికి సంబంధించిన కండలేరు జలాశయం 68 టిఎంసిలతో రూపకల్పన చేసి నిర్మించారు. ఈ ఏడాది ఈ జలాశయంలో ప్రస్తుతం అందిన సమాచారం మేరకు డెడ్ స్టోరేజ్ నీరుమాత్రమే ఉంది. ఇందులో 6 టిఎంసిలు డెడ్ స్టోరేజ్ పోతుంది.

**ఉన్న నీళ్ళు అయిపోయాయి:**

ఈ ఏడాది ఇప్పటి వరకు గంగ అధికారులు అందించిన సమాచారం మేరకు సుమారు 15టిఎంసిల నీటిని అందించారు. ఉన్న నీళ్ళు అయిపోయాయి. అయితే అధికారులు, ప్రభుత్వ సమయస్ఫూర్తితో శ్రీకాళహస్తి, తిరుపతి పట్టణాలకు సంబంధించిన రిజర్వాయర్లు ఫుల్ అయ్యాయి. దాంతో రెండు ప్రాంతాలకు మంచినీటి సమస్య తీరింది. అయితే ఇక వరుణుని కరుణ మీదనే అన్నదాతల భవిష్యత్తు ఆధారపడి ఉంది. ఎల్‌నినో ప్రభావం తిరుపతిజిల్లాలోని శ్రీకాళహస్తి సత్యవేడు, సూళూరుపేట, గూడూరులపై పడింది. తెలుగుగంగలో నీళ్ళు ఆగిపోగా భూగర్భ జలాలు అడుగింటి పోయాయి.

## ఆపదలో అండగా స్వేచ్ఛ ఫౌండేషన్



ఏర్పేడు, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త

ఆపదలో ఉన్నవారికి అండగా నిలుస్తూ సేవా కార్యక్రమాల్లో ముందుండే స్వేచ్ఛ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు వంశీ యాదవ్ మరోసారి మానవత్వాన్ని చాటుకున్నారు. బాలాజీ ఆసుపత్రిలో ఓ రోగికి శస్త్రచికిత్స నిమిత్తం అత్యవసరంగా రక్తం అవసరమని తెలియగానే, వంశీ యాదవ్ ఏమాత్రం ఆలస్యం చేయకుండా స్పందించి ఆసుపత్రికి చేరుకుని రక్తదానం చేశారు. సకాలంలో రక్తం అందించి రోగి కుటుంబానికి అండగా నిలిచారు. ఈ సందర్భంగా వంశీ యాదవ్ మాట్లాడుతూ రక్తదానం కేవలం సేవ మాత్రమే కాదు, ఒక ప్రాణాన్ని కాపాడే గొప్ప మానవతా కార్యక్రమమని అన్నారు. అత్యవసర సమయంలో రక్తం లేక చాలామంది ఇబ్బందులు పడుతున్నారని, ప్రతి ఒక్కరూ తమకు సాధ్యమైనంత సహాయం చేయాలని, యువత రక్తదానానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. స్వేచ్ఛ ఫౌండేషన్ ద్వారా నిరంతరం సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తూ ప్రజలకు అండగా నిలుస్తున్న వంశీ యాదవ్ ను స్థానికులు, పలువురు ప్రముఖులు అభినందించారు.

## గజవాహనంపై ఊరేగిన గజాననుడు

కాణిపాకం, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త:



కాణిపాకం దేవస్థానంలో జరుగుతున్న స్వామివారి బ్రహ్మోత్సవాలలో భాగంగా ఆదివారం రాత్రి విఘ్నవినాయకుడైన గణనాధుడు ఉభయదేవేరులతో కలసి గజవాహనంపై కాణిపాకం పురవీధుల్లో ఊరేగుతూ భక్తులను అనుగ్రహించారు. బ్రహ్మోత్సవాల నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆదివారం స్వామివారికి గజవాహనసేవను అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి కాణిపాకం వన్నియర్ వంశస్థులు ఉభయదారులుగా వ్యవహరించారు. ఈమేరకు ఉభయదారులు ఉదయం వరుస ఉభయం తీసుకురాగా ఆలయ అర్చకస్వాములు స్వామివారి మూలవిరాట్‌కు ప్రత్యేకంగా పంచామృతాభిషేకాలను నిర్వహించారు. అనంతరం శోభాయమానంగా అలంకరించి ప్రత్యేకపూజలతో ధూపదీనైవేద్యాలను సమర్పించారు. అలాగే సాయంత్రం యాగశాలలో యాగమూర్తికి ప్రత్యేక పూజలు నిర్వహించి నైవేద్యాలను సమర్పించారు. తిరిగి రాత్రి అలంకార మండపంలో వేదపండితుల మంత్రోచ్ఛారణ నడుమ అర్చస్వాముల పూజలందుకున్న సిద్ధి, బుద్ధి సమేత గణనాధుడు రంగు రంగుల విద్యుద్దీపాలు, వివిధ రకాల పుష్పాలతో దేదీప్యమానంగా అలంకరించిన గజవాహనంపై అధిరోహించి మంగళవాయిద్యాలు, కోలాటాలు, చెక్కభజనలు వంటి సాంస్కృతిక కార్యక్రమాల నడుమ కాణిపాకం గ్రామ పురవీధుల్లో ఊరేగుతూ భక్తులను కనువిందు చేశారు. ఈకార్యక్రమంలో ఆలయ ఛైర్మన్ వి.మణినాయుడు, ఈఓ కె.పెంచల కిషోర్, ఆలయ ప్రధాన అర్చకులు సోమశేఖర్ గురుకుల్, స్థానాచార్యులు పణిస్వామి, ఏఈఓ ధనపాల్ ఆలయ సూపరెండెంట్‌లు వాసు, కోడండపాణి, టెంపుల్ ఇన్స్‌పెక్టర్‌లు బాలాజినాయుడు, రవిలతో పాటు ఉత్సవ ఉభయదారులు, వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు పాల్గొన్నారు.

## కాణిపాకం రథానికి 85 ఏళ్ళు

కాణిపాకం, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త:



కాణిపాకం దేవస్థానంలో జరిగే స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాల సందర్భంగా స్వామివారు ఊరేగే రథానికి 85 ఏళ్ళు పూర్తయ్యాయి. కాణిపాకం దేవస్థానంలో ప్రతి ఏటా జరిగే స్వామివారి బ్రహ్మోత్సవాలో స్వామివారికి ఒకరోజు రథోత్సవం కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహిస్తుంటారు. స్వామివారు ఊరేగే ఈరథానికి ఇప్పటికి 85 ఏళ్ళు పూర్తయ్యాయి. 1941 సంవత్సరంలో ఐరాల మండలం తిరువణంపల్లెకు చెందిన నారా సుందర నాయుడు అనే ఉభయదారుడు ఈరథాన్ని తయారు చేయించి దేవస్థానంకు అందజేశారు. ఈరథంలో శిల్పకళ ఉట్టి పడుతోంది. ఈరథాన్ని తమిళనాడు రాష్ట్రం తిరువణ్ణామలైకు చెందిన శిల్పులు తయారు చేసినట్లు స్థానికులు చెబుతున్నారు. వెయ్యేళ్ళ చరిత్ర కల్గిన కాణిపాకం ఆలయానికి ఈరథం ఆణిముత్యంలా నిలిచింది. రథోత్సవం సందర్భంగా రథంలోని నాలుగు చక్రాలు చతుర్వేదాలు గాను, ఏడు స్థంభాలు సప్త ఋషులుగాను, ముక్కోటి దేవతలను రథంలో ప్రతిష్టించి వుండడం అద్భుతం. ఈరథానికి ఇటీవలే నూతన చక్రాలను తయారు చేయించారు.

## ఉత్తమ ఉపాధ్యాయునికి సత్కారం



ఏర్పేడు సెప్టెంబర్ 20 ప్రభాత వార్త

ఏర్పేడు మండలం బండారుపల్లి గ్రామానికి చెందిన ఉపాధ్యాయుడు బి.దేవరాజులు ఇటీవల జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకోవడం పట్ల అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. ఈ సందర్భంగా ఆదివారం బండారుపల్లిలో 1989 బ్యాచ్ మిత్రుల ఆధ్వర్యంలో దేవరాజులుకు ఘనంగా సత్కార కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఉమ్మడి చిత్తూరు జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ నెల్లూరు అర్బన్ నియోజకవర్గ పార్టీ పరిశీలకులు రెడ్డివారి గురవారెడ్డి దేవరాజులును శాలువా, పూలమాలతో సత్కరించి అభినందించారు. విద్యార్థుల భవిష్యత్తు కోసం అంకితభావంతో కృషి చేస్తూ ఉత్తమ ఉపాధ్యాయుడిగా అవార్డు అందుకోవడం ఎంతో గర్వకారణమని గురవారెడ్డి ఈ సందర్భంగా అన్నారు. ఉపాధ్యాయ వృత్తికి వన్నె తెచ్చేలా దేవరాజులు చేస్తున్న సేవలు అభినందనీయమని కొనియాడారు. కార్యక్రమంలో 1989 బ్యాచ్ మిత్రులు, గ్రామ పెద్దలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## గరుడసేవలో అశేషభక్తులకు పటిష్ట భద్రత

### -ప్రశాంతంగా నిర్వహణపై సర్వత్రా హర్షం



తిరుమల, సెప్టెంబర్ 20ప్రభాతవార్తప్రతినిధి:

శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాల్లో అత్యంత ప్రధాన ఘట్టమైన శ్రీవారి గరుడసేవ శనివారం అత్యంత వైభవంగా ప్రశాంతంగా ముగిసింది. గరుడసేవను తిలకించేందుకు రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుండి భారీ సంఖ్యలో భక్తులు తిరుమలకు తరలివచ్చారు. భారీగా తరలివచ్చిన భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా భద్రత, ట్రాఫిక్ నియంత్రణ, భక్తుల క్యూలైన్లు, ప్రవేశ-నిష్క్రమణ మార్గాలు, ముఖ్యమైన ప్రదేశాల్లో బందోబస్తు తదితర అంశాలపై పోలీసు శాఖ ప్రత్యేక దృష్టి సారించింది. భక్తులు ప్రశాంతంగా స్వామివారి గరుడసేవను తిలకించేలా అవసరమైన అన్ని భద్రతా చర్యలను సమర్థవంతంగా అమలు చేశారు. అనంతపురం రేంజ్ ఐజి డాక్టర్ షిముషీ బాజ్‌పేయి పర్యవేక్షణలో తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు నేతృత్వంలో, సివిఎస్ఓ కె.వి. మురళీకృష్ణతో పాటు టిటిడి అధికారులు, సిబ్బందితో సమన్వయం చేసుకుంటూ పోలీసు అధికారులు, సిబ్బంది సమష్టిగా విధులు నిర్వర్తించారు. భక్తుల రద్దీకి అనుగుణంగా పరిస్థితులను నిరంతరం పర్యవేక్షిస్తూ, అవసరమైన చోట్ల సిబ్బందిని అప్రమత్తం చేసి భద్రతా ఏర్పాట్లను కొనసాగించారు. గరుడసేవ సందర్భంగా విధులు నిర్వర్తించిన ప్రతి పోలీసు అధికారి, సిబ్బంది సమన్వయం, క్రమశిక్షణ, అప్రమత్తతతో బాధ్యతలు నిర్వర్తించి గరుడసేవ ప్రశాంతంగా ముగిసేలా కృషి చేసినందుకు జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు వారిని అభినందించారు.

# చిత్తూరు మేయర్ కుర్చీ ఎవరికి!

## - రిజర్వేషన్ ఖరారుపై అందరి దృష్టి

చిత్తూరు, అక్టోబర్ 20 ప్రభాతవార్త:

మున్సిపల్ ఎన్నికల ముహుర్తం ఖరారు కానుండటంతో చిత్తూరు మున్సిపల్ మేయర్ కుర్చీ కోసం ఎన్నికల్లో పోటీ పడటానికి ప్రధాన పార్టీల తరపున పలువురు అభ్యర్థులు ప్రయత్నాలు ముమ్మరం చేశారు. మేయర్ కుర్చీకి ఈ సారి ప్రత్యక్ష ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించడంతో ఎన్నికల్లో పెద్ద మొత్తంలో ఖర్చు చేయడానికి సమర్థులైన అభ్యర్థుల కోసం ఇటు అధికార తెలుగుదేశం పార్టీ, అటు ప్రతిపక్ష వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలు అన్వేషిస్తున్నాయి. చిత్తూరు మున్సిపల్ కార్పొరేషన్‌గా ఏర్పడిన అనంతరం జరిగిన రెండు ఎన్నికల్లోను మేయర్ ఎన్నికలు పరోక్ష పద్ధతిలో జరిగాయి. 2014 సంవత్సరంలో మేయర్ పదవి బీసీ మహిళకు రిజర్వ్ కావడంతో 33వ డివిజన్ నుండి తెలుగుదేశం పార్టీ తరపున కార్పొరేటర్‌గా ఎన్నికైన దివంగత కఠారి అనురాధ పరోక్ష పద్ధతిలో మేయర్ అయ్యారు. మేయర్ పదవిలో వున్నప్పుడే కఠారి అనురాధ, ఆమె భర్త కఠారి మోహన్‌లు హత్యకు గురి కావడంతో వీరి కోడలు కఠారి హేమలత సైతం 33వ డివిజన్ గంగనపల్లి నుండి కార్పొరేటర్‌గా ప్రత్యక్షంగా ఎన్నికై ఆపై పరోక్ష పద్ధతిలో మేయర్‌గా ఎంపికయ్యారు. 2021 మున్సిపల్ ఎన్నికల్లో చిత్తూరు మేయర్ కుర్చీ ఎస్సీ జనరల్‌కు రిజర్వ్ కావడంతో 39వ డివిజన్ నుండి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరపున కార్పొరేటర్‌గా విజయం సాధించిన కుమారి అముద పరోక్ష ఎన్నికల్లో మేయర్ అయ్యారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరపున కార్పొరేటర్‌గా ఎన్నికైన కుమారి అముద గత సార్వత్రిక ఎన్నికల్లో రాష్ట్రంలో తెలుగుదేశం ప్రభుత్వం ఏర్పాటు కావడంతో పార్టీ ఫిరాయించి తెలుగుదేశం తీర్థం పుచ్చుకుని మేయర్ కుర్చీని తెలుగుదేశం పార్టీకి అప్పగించారు. చిత్తూరు మున్సిపల్ కార్పొరేషన్‌కు ప్రస్తుతం మూడవ సారి ఎన్నికలు జరుగనున్నాయి. ఈ సారి మేయర్ ఎన్నికలను ప్రత్యక్ష పద్ధతిలో నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించడంతో అధికార తెలుగుదేశం పార్టీతో పాటు ప్రతిపక్ష వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలు మేయర్ అభ్యర్థులుగా ఎన్నికల బరిలో నిలపడానికి ఆర్థికంగా బలంగా వున్న వారి కోసం అన్వేషిస్తున్నాయి. చిత్తూరు మున్సిపల్ కార్పొరేషన్ ఆవిర్భవించిన అనంతరం జరిగిన రెండు ఎన్నికల్లో మేయర్ కుర్చీ ఒకసారి బీసీ మహిళ, మరొక సారి ఎస్సీ జనరల్‌కు రిజర్వ్ అయ్యింది. ప్రస్తుతం జరుగనున్న మున్సిపల్ ఎన్నికల్లో చిత్తూరు మేయర్ కుర్చీ జనరల్ కేటగిరికి రిజర్వ్ అవుతుందని భావించి ఇటు అధికార తెలుగుదేశం పార్టీతో పాటు ప్రతిపక్ష వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలు మేయర్ కుర్చీని కైవసం చేసుకోవడానికి వ్యూహాలు రచించి అమలు చేస్తున్నాయి. చిత్తూరు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో బలిజ సామాజిక వర్గానికి చెందిన వారు ఎక్కువగా వుండటంతో ఆ సామాజిక వర్గానికి చెందిన వారిని మేయర్ అభ్యర్థులుగా బరిలో నిలపాలని ఇటు అధికార తెలుగుదేశం, అటు ప్రతిపక్ష వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలు ఓ నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తోంది. తెలుగుదేశం పార్టీ తరపున కాజూరు బాలాజీ ఇప్పటికే తనకు తెలుగుదేశం పార్టీ తరపున మేయర్ అభ్యర్థిత్వం ఖరారు అవుతుందని భావించి ప్రచారంలో దిగారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త ఎంసి విజయానందరెడ్డి సైతం బలిజ సామాజిక వర్గానికి చెందిన బలమైన వ్యక్తిని మేయర్‌గా బరిలో నిలపడానికి ముమ్మరంగా ప్రయత్నిస్తున్నారు. ఒకవేళ బలిజ సామాజిక వర్గానికి చెందిన బలమైన అభ్యర్థి లభ్యం కాకుంటే తన కుటుంబం నుండి అభ్యర్థిని నిలపాలని ఆయన భావిస్తున్నట్లు తెలిసింది. మరోవైపు మేయర్ కుర్చీ జనరల్ మహిళకు రిజర్వ్ అయితే తెలుగుదేశం పార్టీ తరపున మాజీ ఎమ్మెల్యే సికె బాబు సతీమణి సికె లావణ్యబాబు పోటీ చేయడానికి సిద్ధం అవుతున్నారు.

మేయర్ కుర్చీ ఓసి మహిళకు కేటాయిస్తే తెలుగుదేశం పార్టీ తరపున సికె లావణ్యబాబు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరపున వైకాపా నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ ఎంసి విజయానందరెడ్డి సతీమణి మేయర్ కుర్చీ కోసం పోటీ పడే అవకాశాలు వుంటాయని పరిశీలకులు భావిస్తున్నారు. అలాగే బీసీ జనరల్ కేటగిరికి మేయర్ కుర్చీ కేటాయిస్తే తెలుగుదేశం పార్టీ తరపున మాజీ చుడా ఛైర్మన్ రావూరి ఈశ్వర్‌రావు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరపున మాజీ డిప్యూటీ మేయర్ ఆర్.చంద్రశేఖర్, బీసీ నాయకులు జ్ఞానజగదీష్‌లు పోటీ పడే అవకాశం కన్పిస్తుంది. మరోవైపు చిత్తూరు మున్సిపల్ కార్పొరేషన్‌లో బలిజ సామాజిక వర్గంకు చెందిన వారు అత్యధికులు వుండటంతో మేయర్ కుర్చీని జనసేనకు కేటాయించాలని ఆ పార్టీ కోరుతుంది. చిత్తూరు మేయర్ కుర్చీ కోసం జనసేన ప్రయత్నిస్తే కూటమిలో పెద్ద భాగస్వామ్య పార్టీ అయిన తెలుగుదేశం పార్టీ జనసేనకు మేయర్ కుర్చీ ఇవ్వకుండా ఎక్కువ సంఖ్యలో కార్పొరేటర్ స్థానాలు ఇచ్చే అవకాశం వుంటుందని భావించి జనసేన పార్టీకి చెందిన నాయకులు మేయర్ కుర్చీని జనసేనకు కేటాయించాలనే అంశంను తెరపైకి తెచ్చినట్లు రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు. మేయర్ కుర్చీకి ఈసారి ప్రత్యక్షంగా ఎన్నికలు జరుగుతుండటం, మేయర్ కుర్చీ ఏ వర్గానికి రిజర్వ్ అవుతుందనే విషయంపై ఇప్పటి వరకు స్పష్టత లేకపోవడం, రిజర్వేషన్ ఖరారైన అనంతరం ఈ కుర్చీ కోసం పోటీ చేయడానికి మరికొంతమంది నాయకులు తెరపైకి వచ్చే అవకాశాలు కన్పిస్తున్నాయి. ఏది ఏమైనా మేయర్ కుర్చీ రిజర్వేషన్ ఖరారైతే మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో మేయర్ కుర్చీ కోసం ఎవరు పోటీ పడతారనే విషయంపై స్పష్టత రానుంది.